# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 14 - ఏప్రిల్ - 2026 : పేజీలు 12


## అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన పెంచాలి

■ ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించాలి ■ జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



మిగతా 2లో

## పిజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతీ అర్జీని విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూపండి

■ జిల్లా ఎస్పీ పి.జగదీష్ ■ ప్రజల నుండీ 169 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



మిగతా 2లో

# రైతుల త్యాగ ఫలితమే అమరావతి



- అమరావతిని అజరామరం
- ఐదుకోట్ల ఆంధ్రుల తరఫున ధన్యవాదాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేష్‌తో పాటు అనంత, హిందూపురం ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ,బి కె.పార్థసారధి

**అనంతపురం. ఏప్రిల్ 13 మనం బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్రకు దేశ ప్రథమ పౌరురాలు సాక్షి సంతకం కావడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని రాష్ట్ర విద్య,ఐటీశాఖలమంత్రినారాలోకేష్ ప్రశంసించారు. ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అయిన రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన బిల్లుకు దేశమంతా ఒక్కటై మద్దతు ఇవ్వగా, రాజముద్ర వేసి అమరావతికి శాశ్వతత్వం కల్పిస్తూ శాసనం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆంధ్రులు జేజేలు పలుకుతున్నారు. మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మా రాజధాని అమరావతి అని ఆంధ్రజాతి సగర్వంగా తల ఎత్తి చాటేలా చారిత్రక అమరావతి రాజధాని చట్టంపై సంతకం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు రాష్ట్రప్రతి భవన్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. విభజనతో కోలుకోని విధంగా ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని, రాజధాని లేని రాష్ట్రంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని గుర్తించి.. ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా అమరావతిని రాజధానిగా నిర్ణయిస్తూ చట్టం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఆంధ్రజాతి తరఫున ప్రత్యేక

మిగతా 2లో



### మున్సిపాలిటీ ఆదాయాన్ని గండి కొడుతున్న

# మున్సిపల్ కమిషనర్,ఎల్‌టిపి




అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన పట్టణ ప్రణాళిక విభాగం

**గుత్తి మున్సిపాలిటీలో ఎల్‌టిపిగా ఉన్న ఎస్ ఖాజా మైనుద్దీన్ అనే వ్యక్తి మున్సిపాలిటీలో ఎల్‌టిపి గా ఉన్నప్పుడు నుంచి దాదాపు 50 పైగా ప్లాన్ లు అప్రూవల్ ఇచ్చాడు. మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణదారులు భవన నిర్మాణం కోసం మున్సిపాలిటీలో ప్లాన్‌కి అప్లై చేస్తే మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, భవన నిర్మాణదారులకు ప్లాన్‌లు ఎల్‌టిపి ఖాజా మైనుద్దీన్ కి ఇస్తేనే మేము అప్రూవల్ ఇస్తాం అని చెప్పి షరతులు పెడతారు. ఈ విషయాన్ని ఆసరా తీసుకొని ఖాజా మైనుద్దీన్ భవన నిర్మాణదారులతో రకరకాల షరతులు చెప్పి ప్లాన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడతాడు.**

**అనంతపురం ఏప్రిల్ 13 మనంన్యూస్ :** తర్వాత భవన నిర్మాణదారులు ఇంటి అవసరం కోసం మున్సిపాలిటీ షరతులు పాటించలేక ఎల్‌టిపిని ప్లాన్ అప్రూవల్ చేయండి అని చెప్పి వేడుకుంటారు

మిగతా 2లో



గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్‌మియా



ఎల్‌టిపి ఎస్.ఖాజా మైనుద్దీన్

## కరువు నివారణకు జలధారే మార్గం

○ నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం
○ చెరువులు, కాలువల పునరుద్ధరణతో నీటి సమస్యకు పరిష్కారం



**ధర్మవరం అర్బన్, ఏప్రిల్ 13, మనం న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని చెరువు కట్ట వద్ద నిర్వహించిన జలధార జలహారతి సాగు నీటి సంఘాల బాధ్యత 100 రోజుల కార్యక్రమం (06/04/2026 నుంచి 14/07/2026 వరకు)లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని గంగపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా చేపట్టబడింది. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జలధార అనే కార్యక్రమాన్ని సంప్రదాయ పద్ధతులను పునరుద్ధరించే దిశగా అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో గ్రామాల్లో చెరువులు, కాలువలు, ఫీడర్ ఛానల్స్ శుభ్రపరిచే పనులు ప్రజలే బాధ్యతగా తీసుకుని నిర్వహించేవారని, అయితే కాలక్రమేణా ఆ బాధ్యత భావన తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం

మిగతా 2లో

## బోసిపోయిన తహసిల్దార్ కార్యాలయం




**మండల ప్రజలకు కార్యాలయ సేవలు దూరం**

గుడిబండ మండల కేంద్రంలో తహసీల్దారు కార్యాలయం దృష్టి బొమ్మల నిలిచింది అధికారులు లేని తాసిల్దార్ కార్యాలయం బోసిపోయినట్లు కనబడుతోంది ఆ కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చి పోయే వారు కూడా కరువయ్యారు ఆ కార్యాలయంలో ఏ పని కూడా జరగదని వృత్తగా అక్కడికి వెళ్లడం ఎందుకని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదివరలో గత 15 రోజుల క్రితం తహసిల్దారు రైతు దగ్గర పాస్ పుస్తకం చేయడం కోసం లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు

**గుడిబండ ఏప్రిల్ 13 మనం న్యూస్ :** ఆ రోజు నుండి ఇక కార్యాలయంలో ఏ పని జరగలేదు. తహసిల్దార్ కార్యాలయంలో పనుల నిమిత్తం వెళ్లిన తాసిల్దారు లేరు మీకు ఏ పని జరగదు అని సమాధానం వస్తుందిఅని ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్యాంకుల్లో రైతులు పంట రెన్యువల్ చేసే సమయం. రైతులకు సంబంధించిన1బి లో కొన్ని నంబర్లు అసైన్ భూముల కింద తొలగించారు. ఆ నంబర్లు వన్ బి లో కనబడవు మీ భూమి కింద

మిగతా 2లో

## మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కణేకల్ ఏప్రిల్ 13 మనం న్యూస్:** మండలం లోని మాల్యాం గ్రామంలో సోమవారం మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాహిత్యానికి చేసిన సేవలు అపారం, రామాయణం ద్వారా సమాజానికి ధర్మ మార్గాన్ని చూపిన మహానుభావుడు, ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.వాల్మీకి మహర్షి తపస్సు చేస్తున్నప్పుడు ఆయన చుట్టూ పుట్టలు పెరిగినా గమనించనంతటి గాఢమైన ఏకాగ్రతను ప్రదర్శించినందున ఆయనకు 'వాల్మీకి' అనే పేరు వచ్చిందన్నారు. భావితరాలకు ఆయన జీవితం ఓ స్ఫూర్తిదాయకమని వివరించారు. మనిషి గతం ఎలా ఉన్నా,

మిగతా 2లో

# పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 13 మనంన్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, పద్మావతి, అఖిల, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 587 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అర్జీదారులతోమాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలుజారీచేశారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ ఉంచకుండా గడువులోపు అత్యంతనాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అర్జీల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిసి వీర్రాజు, డిఆర్డిఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, హౌసింగ్ పిడి శైలజ, ఐసీడీఎస్ పిడి శ్రీదేవి,ఎన్టీఆర్వైద్యసేవజిల్లాకోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి,జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖలజిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ అవకతవకల ఫిర్యాదులపై విచారణ చేయండి

- ఐ.పిఆర్ ఏడిని ఆదేశించిన జిల్లా కలెక్టర్
- అనర్హుల జర్నలిస్టుల ఏరివేస్తామని ఏడి స్పష్టం
- జర్నలిజాన్ని నమ్ముకున్న తమకు న్యాయం చేయాలని కోరిన సీనియర్ జర్నలిస్టులు



**అనంతపురం, ఏప్రిల్ 13 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా అక్రిడిటేషన్ల మంజూరు లో జరిగిన అవకతవకల ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ స్పందించారు. వెంటనే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సమాచార శాఖ ఏడిని ఇలా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఫిర్యాదుల దినోత్సవం లో అనేక దశాబ్దాలుగా జర్నలిజాన్నే నమ్ముకున్న తమకు న్యాయం చేయాలని సీనియర్ జర్నలిస్టు భాస్కర్ రెడ్డి, రమేష్ రెడ్డి, షేక్ బికారి, పరంధామ, త్యాగరాజు, రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులు వినతిపత్రం ఇచ్చుకున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ నిబంధనల మేరకే అర్హులైన వారికి అక్రిడి టేషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయినా ఇప్పుడు వచ్చిన ఫిర్యాదు పై క్షుణ్ణంగా జాబితాను మరో మారు విచారణ జరిపి అనర్హులైన అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టులను తొలగించాలని ఏడిని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలపై సమాచార శాఖ అధికారి స్పందిస్తూ తప్పకుండా సీనియర్ పాత్రికేయులుఇచ్చిన ఫిర్యాదు పై విచారణ నిర్వహిస్తామన్నారు. తమ విచారణలో అనర్హుల పాత్ర ఉన్నట్లు తేలితే ప్రభుత్వ నిబంధనల మేరకు తగు చర్యలు చేపట్టేందుకు కలెక్టర్కు నివేదిస్తామన్నారు. నమ్ముకున్నాం..న్యాయం చేయండి...ముప్పై, ముప్పైఐదేళ్లు గా జర్నలిజం వృత్తినే జీవనాధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్నాం.. మాకు మరో దారి లేదు. ఇలాంటి పరిస్థితులలో మానవతా దృక్పథంతో కొన్ని ప్రభుత్వ నిబంధనలను సడలింపు చేసైనా అక్రిడిటేషన్ల మంజూరులో తమకు న్యాయం చేయాలని సీనియర్ పాత్రికేయులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిబంధనల బూచి చూపి మరి ఈ విధమైన ఆధారం లేని జర్నలిజన్ని నమ్ముకున్న తమకు తీరని అన్యాయం జరిగిందని ద్వారా పత్రం ద్వారా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రస్తుత సంవత్సరంలో కొత్తగామంజూరుచేసినఅక్రిడిటేషన్ల జారీ తతంగం పలు అనుమానాలకి దారి తీస్తుందని కలెక్టర్ కు వివరించారు.తమకుజరిగినఅన్యాయంపై సానుకూల నిర్ణయం తీసుకోవడంతో పాటు ప్రస్తుతం మంజూరు అయిన అక్రిడిటేషన్ల వ్యవహారాన్ని మరోమారు క్షుణ్ణంగా విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కలెక్టర్ నేతృత్వంలో సమావేశమైన అక్రిడిటేషన్ల కమిటీ ముందుంచిన జాబితా కు సమాచార శాఖ అధికారులు తయారుచేసిన ఫైనల్ జాబితాకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సీనియర్ పాత్రికేయులు కలెక్టర్కు వివరించారు.ఇందులో పలువురు జర్నలిజంవృత్తికి సంబంధం లేని వారు అక్రిడేషన్లు పొందారని, ఈ లోపాయికారి వ్యవహారంలో కొందరు సీనియర్ పాత్రికేయులు తమ వంతు పాత్రను పోషించిన ఉదంతాన్నినిగ్గుతేల్చాలనివారుకలెక్టర్‌ను అభ్యర్థించడంజరిగింది.పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని సంబంధిత అధికారులు సైతం గుర్తించినట్లు విశ్వసనీయసమాచారం.ఈ అక్రమాలు అవకతవకలపై సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు నిష్పాక్షికంగా విచారణ నిర్వహిస్తే పాత్రికేతర రంగానికి చెందిన అక్రమంగా అక్రిడిటేషన్ల పొందిన వారి బండారం బయటపడే అవకాశం ఉంది.



# అసాంఘిక కార్యకలాపాలపై రాజీలేని పోరాటం చేస్తాం

**- డీజే సౌండ్ సిస్టంలకు అనుమతి లేదు - గుడిబండ ఎస్సై రమేష్ బాబు**



**గుడిబండ ఏప్రిల్ 13 మనంన్యూస్:** గుడిబండ మండల వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలైన మట్కా పేకాట కర్ణాటక మద్యం పై రాజీలేని పోరాటం చేసి అణగ తొక్కుతామని గుడిబండ ఎస్సై రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో పెళ్లి కార్యక్రమాల్లో కానీ, వినోద కార్యక్రమాల్లో గాని, దేవతా ఉత్సవాల్లో కానీ డీజే సౌండ్ సిస్టంలను వాడకూడదని ఈ సందర్భంగా హెచ్చరించారు. కేవలం మైక్ సిస్టంలతోనే కార్యక్రమాలు నిర్వహించుకోవాలని దానికి కూడా పోలీసుల అనుమతి తప్పనిసరి అని అనుమతికి పది మంది సాక్షులు ఉండి ఏదైనా సమస్య జరిగితే వారే జావాబ్ దారిగా ఉండాల్సి వస్తుందన్నారు. ఏ గ్రామంలో డిజె సౌండ్ ఉంటుందో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని గుండె సమస్యలు ఉన్నవారు, బిపి ఉన్నవారికి ప్రాణాపాయ సమస్యలు తలెత్తుతాయని అందుకు డిజె సౌండ్ లను నిషేదిస్తామన్నారు. జూదాలు, కర్ణాటక మద్యం విక్రయాలు మట్కా లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి ఒకసారి దొరికితే బైండోవర్ చేస్తామని అదే వ్యక్తి చట్ట వ్యతిరేక కార్యకాలపులు చేసి మళ్లీ దొరికితే లక్ష జరిమానా వేస్తామని కట్టలేని సమయంలో జైలుకు పంపుతామని అదే వ్యక్తి మూడవసారి పోలీసులకు మళ్లీ దొరికితే జిల్లా బహిష్కరణగా ఉంటుందని ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు.

# మాంఛూ ఫెర్రర్‌ను కలిసిన నదీం

**- ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ హర్షణీయం**



**అనంతపురం,ఏప్రిల్ 13 మనంన్యూస్ :** రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటి)కి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ చేయడం శుభపరిణామమని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (ఐ హెచ్ ఆర్) జాతీయ ఉపాధ్యక్షులు షేక్ నదీం హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజల తరపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛూఫెర్రర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నదీం మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 1969లో ఆర్డీటిని స్థాపించి గ్రామీణ వర్గాల సాధికారత, నిరుపేదలకు సేవ కోసంనిరంతర కృషిసాగించారనిచెప్పారు.అన్నే ఫెర్రర్, మాంఛూ, విశాఫెర్రర్ నిబద్ధతతో విద్య, వైద్యం, బాలల సంక్షేమం, మహిళా సాధికారత, వికలాంగుల పునరావాసం, పర్యావరణ పరిరక్షణ, క్రీడారంగాల్లో చెరగని ముద్ర వేశారని వివరించారు. బత్తలపల్లి ఆసుపత్రి, అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, పర్సనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ చాలా కీలకమన్నారు. ఉమ్మడి అనంతపురంజిల్లాలోఅత్యంతవెనుకబడిన గ్రామాలలో,పేద ప్రజలకు వైద్యం, విద్య, ఇతర మౌలిక వసతులు కల్పిస్తూ ఎనలేని సేవలు అందిస్తోందని తెలిపారు.



# మహిళల సాధికారతే వికసిత భారత్‌కు బలమైన పునాది

- 33% మహిళా రిజర్వేషన్‌తో కొత్త దిశలో దేశం
- మహిళలతో కలిసి నారీ శక్తి వందన్ ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**బత్తలపల్లి, ఏప్రిల్ 13 మనంన్యూస్ :** బత్తలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మహిళలతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నారీ శక్తి వందన్ సమ్మేళన్ ప్రత్యక్ష ప్రసారాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖా మాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ వీక్షించారు. మంత్రి మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే చట్టసభల్లో మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అందుకేలోక్‌సభ,రాష్ట్రఅసెంబ్లీలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును నరేంద్ర మోదీ నాయకత్వంలో సెప్టెంబర్2023లో ఆమోదింపజేయడం జరిగినదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అత్యవసరమని, ఈ నెల 16, 17, 18 తేదీలలో పార్లమెంటులో కీలక చర్చలు జరగనున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు అవుతుండటం గర్వకారణమని, వికసిత భారత్ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని మంత్రి స్పష్టం చేశారు. ఈ నారీ శక్తి వందన్ సమ్మేళన్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, మహిళల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, సాధికారతపై అవగాహన పెంచడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అదేవిధంగా, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియమం ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. కుటుంబాన్ని సక్రమంగానడిపించేమహిళ సమాజాన్ని కూడా ముందుకు నడిపించగలదనే నరేంద్రమోదీసందేశాన్ని మంత్రి ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం మహిళా సాధికారతపై దృష్టి సారించడానికి పలు సంక్షేమ పథకాలను అమలు అమలు చేస్తోంది వాటిలో ముఖ్యంగా బేటీ బచావో బేటీ పడావో బాలికల రక్షణ, విద్య ప్రోత్సాహం, ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్లు,ఆరోగ్య రక్షణ, సుకన్య సమృద్ధి యోజన బాలికల భవిష్యత్‌కోసంపొదుపు, ప్రధాన్ మంత్రి ముద్రా యోజన మహిళా వ్యాపారులకు రుణాలు, స్టాండ్ అప్ ఇండియా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సా హం, ఈ పథకాల ద్వారా కోట్లాది మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడుతున్నారని మంత్రి తెలిపారు. దేశంలో పేద ప్రజలకు బ్యాంకింగ్ సౌకర్యాలు అందించేందుకు 2014లో ప్రారంభించిన ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది మంది జీరో బ్యాలెన్స్ బ్యాంక్ అకౌంట్లు తెరవబడినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు కూడా బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చి, నేరుగా ప్రభుత్వపథకాల లబ్ధిపొందుతున్నారని పేర్కొ న్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో జ్ఞాన వికాసం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నేషనల్ రూరల్ లైబ్రరీ మిషన్ ద్వారా గ్రామీణ యువత, మహిళలకు పుస్తకాలు, డిజిటల్ వనరులు అందించి విద్యా ప్రమాణాలను పెంచడమే లక్ష్యమని తెలిపారు. మహిళల రాజకీయ ప్రాతినిధ్యం పెంపు, ఆర్థిక సాధికారత, సామాజిక గౌరవం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశాన్ని వికసిత భారత్ దిశగా ముందుకు నడిపిస్తున్నాయని మంత్రిసత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆయన ప్రసంగం అనంతరం మహిళాసాధికారతదిశగా ప్రధానిమోదీ తీసుకున్నఈ చారిత్రాత్మక నిర్ణయానికి మద్దతుగా ప్రతి ఒక్కరూ 9667173333 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రికార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, భాజపా మండలకన్వీనర్ ఆకులేటి భాస్కర్, మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, జడ్పిటిసి కోటి సుధా పాల్గొన్నారు.



# అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మిక తనిఖీ

- డిప్యూటీ డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ మంజువాణి





**అమరాపురం,ఏప్రిల్ 13,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురం పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను సోమ వారం శ్రీ సత్య సాయి జిల్లా డెప్యూటీ డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ మంజువాణి అకస్మిక తనిఖీ చేపట్టారు.తొలుత అస్పత్రి డాక్టర్, సిబ్బంది తమ విధులకు హాజరుపై ఆరా తీశారు.అనంతరం డ్యూటీ అటెండెన్స్ ను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ అస్పత్రికి వచ్చేరోగులుపట్ల ప్రత్యేక శ్రద్ధపెట్టి వైద్య పరీక్షలు చేయాలన్నారు.విధులలో ఎవరైనా సరే నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఉపేక్షిశీచేప్రసక్తే ఉండదన్నారు.అస్పత్రితో పాటుపరిసర ప్రాంతంనుపరిశుభ్రంగాపెట్టుకోవాలన్నారు.అస్పత్రిలోడాక్టర్తోపాటు,పర్మాసిస్ట్,హెడ్నర్స్ ,సిబ్బంది అందుబాటులోఉంటూ ప్రజలకు వైద్యసేవలుఅందించాల్సిందిగా ఆమెపలు సూచనలు,సలహాలునిచ్చారు.కార్యక్రమంలోడాక్టర్ మనోహర్ నాయక్, యూడీసీ త్రిలోక్,పర్మాసిస్ట్ నూర్జాన్,ఆరోగ్య సిబ్బంది,అస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన ఎంతో అవసరం..



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 13 మనంన్యూస్ :** సమాచార హక్కు చట్టంపై అవగాహన ఎంతో అవసరమని సబ్ రిజిస్టర్ అధికారి తాయన్న తెలి పారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును, స్లాట్ బుకింగ్పై అవగాహన కార్యక్ర మాన్ని వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ స్లాట్ బుకింగ్పై అవగాహన చేసుకుని మంచి ఫలితాలను అందించాలని తెలిపారు. డిజిటల్ క్యూ మేనేజ్మెంట్ సిస్టం స్లాట్ బుకింగ్ మార్చి మూడవ తేదీ 2025న ప్రారంభించడం జరిగిందని వారు గుర్తు చేశారు. స్లాట్ బుకింగ్ ఎలా చేయాలి? అన్ని విషయాలు కూడా వారు వివరించారు. ప్రజలకు లాభాలు చేకూర్చే విధంగా మన విధులు ఉండాలని, దీని ద్వారా వెయిటింగ్ సమయం తగ్గుతుందని, సౌకర్యవంతమైన ప్రణాళిక కూడా వస్తుందని, పారదర్శకతో కూడినరిజిస్ట్రేషన్ప్రక్రియసమయపాలనతోక్రమబద్ధమైనదిగా మారుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**గార్లదిన్నె ఏప్రిల్ 13 మనంన్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక రైతు భరోసా కేంద్రం నందు ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన కార్యక్రమం చేపట్టిన మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్. మండలంలో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాలలో ఉన్న సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కలెక్టర్ ఆదేశాల మేరకు ఈసారి ఎలినో ప్రభావం వలన వర్షాలు తక్కువగా నమోదు అవుతాయని వాతావరణ సూచనలు ఉన్నందున పీఎండ్స్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) ప్రీ మొన్సూన్ డ్రై సౌయింగ్ లి అంటే వర్షాలు లేకపోయినా 5 రకాల ప్రధాన విత్తనాలయిన జొన్న,సజ్జ,ఆముదం, అనుములు అలసంద విత్తనాలకు బంక మట్టి,బూడిద,ఘన జీవామృతం మరియు బీజామృతంతో కోటింగ్ ఇచ్చి అన్ని కలిపి విత్తుకోవాలి.ఇలా విత్తుకోవడం వలన బెట్ట పరిస్థితులను తట్టుకొని పంట మొలుస్తుంది.రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. ఆదాయం పెరుగుతుంది.హాఫ్ మూన్ మోడల్జీవామృతం, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, తయారీ విధానం ఎలా వాడాలి అని తెలియజేశారు ఈ. కార్యక్రమంలో, ఏఈఓ హరి, జబీన్ఫ సిబ్బంది మానస మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫాబెట్జ్ యూకే ఇంటర్నేషనల్ స్కూలు వార్షికోతవం

- అతిథులుగా హాజరైన ఎంపీ, జిల్లా జడ్జి



**అనంతపురం, ఏప్రిల్ 13 మనంన్యూస్ :** అనంతపురం రాంనగర్ రిజిష్టర్ కార్యాలయం వద్దనున్న అల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా జడ్జి ఎన్.రాజశేఖర్, సీనియర్ అడ్వకేట్, ఫ్యామిటీ కౌన్సిల్ మెంబర్ హరి కృష్ణ నామసేవ, ప్రధానోపాధ్యాయురాలు గొడుగు విజయలక్ష్మీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ ప్రీస్కూలులో అత్యుత్తమ బోధనతో పాటు పిల్లల కోసం ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయడం, పిల్లల పట్ల బాధ్యతాయుతంగా సిబ్బంది ఉండటం సంతోషకరమన్నారు. ఈ స్కూలుమరింతఅభివృద్ధిచెందాలని ఆకాంక్షించారు. అనంతరం కరస్పాండెంట్ జశ్వంత్ వ్యాస్ మాట్లాడుతూ అల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూలులో చిన్నారి విద్యార్థులకు అన్ని వసతులు





కల్పించామని,తల్లిదండ్రులసహకారం.. అత్యుత్తమ విద్యాబోధన అందిస్తున్నామన్నారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలను, భరతనాట్యం తిలకించి .. డ్యాన్స్మాస్టర్ వంశీ, ఉపేంద్ర, రమ్య రాజేంద్రలను అతిథులు అభినందించారు. కార్యక్రమంలో బెస్త సేవా సంఘం గౌరవాధ్యక్షులు మేక చంద్రబాబు, డైరెక్టర్ గణేష్ అజిత్, ప్రిన్సిపల్ సాయి శరణ్య, ఉపాధ్యాయులు అరుణ, రిజ్వానా, గౌసియా, నందిని, రజియా సుల్తానా, షెహనాజ్, లక్ష్మి, హాసిని,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత, వేగం రెండూ కీలకం

కదిరి గేట్ ఆర్ అండ్ బి పనులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యక్ష పరిశీలన



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 13, మనంన్యూస్:** ధర్మవరం పట్టణ అభివృద్ధిలో భాగంగా కదిరి గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఆర్ అండ్ బిపనులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుత నిర్మాణ పరిస్థితులు, పనుల పురోగతి మరియు ఎదురవుతున్న సవాళ్లపై అధికారులతో పాటు కాంట్రాక్టర్తో మంత్రి సమగ్రంగా చర్చించారు. పనులు ఎలా కొనసాగుతున్నాయో వివరంగా తెలుసుకుంటూ, నిర్మాణంలో ఎక్కడా రాజీపడకుండా నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి దశలో కూడా సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన నిర్మాణం జరగాలని మంత్రి సూచించారు. ప్రజలకు ముఖ్యమైన రవాణా సౌకర్యంగా నిలిచే ఈ నిర్మాణం ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులోగా పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. పనులు వేగవంతం చేయడంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా తగ్గించడానికి ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజల ప్రయాణం సులభతరం కావడంతో పాటు సమయం కూడా ఆదాఅవుతుంది. అందుకే పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయడం అత్యంత ముఖ్యం అని పేర్కొన్నారు.ధర్మవరం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక దృష్టి ఫలితంగా ఇలాంటి కీలక మౌలిక సదుపాయాలు రూపుదిద్దుకుం టున్నాయని,ప్రజలకుమెరుగైన సౌకర్యాలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.



# జలధారకు సంబంధించి 10రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయండి

- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- రామగిరిలో ఇరిగేషన్ శాఖ అధికారులతో జలధారపై సమీక్ష సమావేశం
- చెరువులు, రైతులు, తాగునీటి అవసరాలే ప్రాధాన్యమన్న ఎమ్మెల్యే సునీత



**అనంతపురం. ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి :** జలధార పథకం కింద ఎలాంటి పనులు చేపట్టాలన్న అంశంపై పది రోజుల్లోపు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. సోమవారం రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ శాఖ అతిథి గృహంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో జలధార పథకం కింద పనుల ఎంపిక, నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార కార్యక్రమంలో ఎలాంటి పనులు చేయాలన్న అంశాలగురించిచర్చించారు. ఇందులో ముఖ్యంగా చెరువుల మరమ్మతులు, చెరువుల పటిష్టతకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే రైతుల అవసరాలు, తాగునీటి సమస్య తీర్చే విధంగా పనులు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులు, జలధార ఇన్చార్జి, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో కలిసి పనులను గుర్తిస్తామని అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే సునీత కొన్ని సూచనలు చేశారు. గ్రామంలో చేపట్టే ప్రతి పని రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. అందుకే సాగునీటి సంఘాలు, రైతులు, గ్రామ ప్రజల సహకారంతో నిర్ణయం తీసుకోవాలన్నారు. మొత్తం పది రోజుల్లో ఈ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆ తర్వాతపనులుప్రారంభించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని దీని ఫలితాలు వచ్చే వర్షాకాలంలో మనకి కనిపించాలన్నారు. ఎక్కడ కూడా మనం చేపట్టే పని వృధాగా ఉండకూడదన్నారు.ఖచ్చితమైన ప్రణాళికతో దాని ఫలితాలు ఇచ్చే విధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.



# గోనుగుంట్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**బత్తులపల్లి, ఏప్రిల్ 13 మనం న్యూస్:** మండలం పరిధిలోని మాల్యవంతం గ్రామంలో సోమవారం కిమ్స్ - సవేరా హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య బృందములో ప్రసిద్ధ డాక్టర్లు శ్రీ డా" వెంకట సింహ (అంకాలాజిస్ట్), డా" వనీంద్ర (జనరల్ మెడిసిన్ ) డా" నీతు (రేడియాలజిస్ట్) ఇస్మాయిల్ (ఏజీఎం ) హరీఫ్ (మేనేజర్ ) మరియు కిమ్స్ - సవేరా స్టాఫ్ పాల్గొన్నారు. వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి ఉచిత క్యాన్సర్ పరీక్షలు చేశారు. అలాగే అక్కడికి వచ్చిన గర్భస్త్రీలకు కూడా పరీక్షలు నిర్వహించారు.. గోనుగుంట్ల విజయ్ కుమార్ మాల్యవంతం గ్రామ ప్రజల కోసం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరంలో నిర్వహించడంతో హర్షించారు మరియు గోనుగంట్ల విజయ్ కుమార్కి ధన్యవాదములు తెలియజేశారు. అలాగే వైద్య శిబిరం ముగియగానే వైద్యులకు గ్రామప్రజల సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల విజయ్ కుమార్ , తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, గోనుగుంట్ల ప్రవీణ్, గోనుగుంట్ల పరేష్, పత్తిపాటి



వెంకటనారాయణ, యూనిట్ ఇంచార్జ్ మనోజ్, శ్రీరాములు,బోయపాటిరాము, చిట్రా నాగభూషణ, చిట్రాఓబిలేసు డీలర్ వెంకటేష్, కోడిమి ఓసురప్ప, మంగళ క్రిష్ట, బోయ ఓబిలేసు, తిక్కస్వామి, డీలర్ క్రిష్ణ, యర్రప్ప, రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

# మడకశిరలో 82 మంది బాధిత లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

– ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజు



**మడకశిర,ఏప్రిల్ 13,మనంన్యూస్:** వివిధప్రమాదాలు,అనారోగ్య కారణాలతో కార్పొరేట్ అస్పత్రి లలో వైద్య చికిత్సలు చేయించుకున్న మడకశిర నియోజక వర్గంలోని 82 మంది బాధిత లబ్దిదారుల కుటుంబాలకు రూ 30.34లక్షలు విలువగల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజు తెలిపారు.మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గంలోని బాధిత లబ్దిదారుల కుటుంబాలకు సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూఆరోగ్యంబాగాలేక. ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆసుపత్రి బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులకు సకాలంలో చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్న విషయం తెల్సిందే నన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైనవారు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆసుపత్రి బిల్లులను అర్జీల రూపంలో పెట్టుకున్న వారందరికీ సకాలంలో చెక్కులు మంజూరు కావడంతో వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న విషయం తెల్సిందేనన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతినని, పేద ప్రజల అభివృద్ధి కోసం ఎప్పుడు కృషి చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బివిఎస్ గురుమూర్తి, నియోజక వర్గంలోని టిడిపి మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల కమిటీ నాయకులు కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# పేరూరు డ్యామ్‌కు వెంటనే నీటిని విడుదల చేయాలి

▪ వైసిపి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి డిమాండ్ ▪ శ్రీ సత్యసాయి జిల్లా జేసికి వినతిపత్రం



**అనంతపురం ఏప్రిల్ 13**
**మనం న్యూస్ ప్రతినిధి :**
పేరూరు డ్యామ్‌కు వెంటనే నీటిని విడుదల చేయాలని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను రాప్తాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కలిశారు. నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల వైసీపీ నాయకులతో కలిసి పేరూరు డ్యాంకుకు వెంటనే నీరు విడుదల చేయాలని కోరుతూ జేసికి వినతిపత్రం అందజేశారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం రైతులకు నీరు అందించగా, ప్రస్తుతం మాత్రం నీటి సమస్య తీవ్రమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాప్తాడు నియోజక వర్గంలో కరువు పరిస్థితులకు మాజీ మంత్రి పరిటాల సునీతయే కారణమని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక జీఓ ఇచ్చి పేరూరు డ్యాంకుకు నీరు అందించారని ఆయన గుర్తు చేసారు. దశాబ్దాలుగా ఎండిపోయిన డ్యామ్ కు సుమారు 65 కిలోమీటర్ల కాలువ తవ్వించి మూడేళ్ల పాటు నీటిని అందించామన్నారు.రైతుల కోసం రాప్తాడు నియోజకవర్గంలో మూడు వేల ఉచిత బోర్లు వేసి తాము అండగా నిలిచామని చెప్పారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న నేతలు మాత్రం రైతుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాము పాపంపేటకు నీరు ఇవ్వాలని ప్రయత్నించినప్పుడుఇళ్లనుకూడా కూల్చివేశారని ఆరోపించారు. రెండేళ్లు గడిచినా పేరూరు డ్యాంకుకు చుక్క నీరు కూడా ఇవ్వలేదన్నారు. హంద్రీ–నీవా కాలువకు కాంక్రీట్ లైనింగ్ వేసి నీటిని కుప్పంకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో వంద అడుగుల బోరు వేస్తే నీరు వచ్చేదని, ఇప్పుడు 400 అడుగులకు వేసినా నీరు రావడం లేదని చెప్పారు. 2018లో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమిపూజ చేసినప్పటికీ అవి పూర్తి చేయలేదని అన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో రూ.170 కోట్ల పనులు కూడా బిల్లులు చేశామని తెలిపారు. అయితే ఒక్క పని కూడా చేయకుండా పేరూరు డ్యామ్ కు పరిటాల రవి పేరు పెట్టుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. రైతుల సమస్యలను పట్టించు కోకుండా భారీ కమిషన్లు తీసుకుంటున్నారని తోపుదుర్తి ఆరోపించారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర,ఏప్రిల్ 13,మనంన్యూస్:** ప్రజా సమస్యల పరిస్కార వేదిక ద్వారా ప్రజల నుండివచ్చినవినతులనుపరిశీలించి వాటి పరిష్కరానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు.మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల నుండి వచ్చిన అర్జీలు అయన నేరుగా స్వీకరించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజల నుంచి వినతి పత్రం ద్వారా వచ్చిన ప్రతి సమస్యను అయన క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజల సమస్యలు పరిష్కరించడంలో జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమశీ కోసం తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి,ఎల్లవేళలాప్రజలకుఅండగా నిలవడానికి నా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎమ్మెల్యేప్రజలకుభరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బివిఎస్ గురుమూర్తి, టిడిపి మడకశిర మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు,నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి

వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం ఏప్రిల్ 13**
**మనం న్యూస్ ప్రతినిధి :**
గత సార్వత్రిక ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలుఅంటూప్రజలను నమ్మబలికి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఫ్యలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైయస్సార్ సీపీ శ్రేణులకు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల పార్టీ పదవులు దక్కిన పలువురు పార్టీ నేతలు సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగాఅనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సమష్టిగా పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.రాబోవు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలనిపిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైయస్సార్‌సీపీజిల్లా ప్రధానకార్యదర్శిరాజశేఖర్ యాదవ్, రజకవిభాగంజిల్లాఅధ్యక్షులు నారాయణ స్వామి, పబ్లిసిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,ట్రేడ్‌యూనియన్‌నగరప్రధాన కార్య దర్శి ప్రభాకర్, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# రోడ్డు నిబంధనలను పాటించండి ప్రాణాలను కాపాడుకోండి

– ఎస్ఐ రమేష్ బాబు



**గుడిబండ,ఏప్రిల్ 13,మనంన్యూస్:** రోడ్డు నిబంధనలను పాటించండి తమ ప్రాణాలను కాపాడుకోండని ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.గుడిబండ మండలం, చిగతుర్పి గ్రామంలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదన్నారు.వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుబడితే పిల్లల తల్లితండ్రులపై కేసులు నమోదు చేయడంతో పాటు భారీగా జరిమాన విధించడం జరుగుతుందని అయన హెచ్చరించారు.అదేవిదంగా పిఓసిఎస్ఓ కేసులు పట్ల ప్రజలకు స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు.దొంగతనాలు బారినపడకుండా ముందు జాగ్రత్తలు పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ పలు సూచనలు సలహాలుఇచ్చినట్లు అయన వివరించారు.గ్రామాల్లో బాల్యవివాహాలు జోలికి వెళ్లకుండా ఉండాలని,వాటి ప్రభావంతో కలిగే నష్టాలు పట్ల ఎస్ఐ నగేష్ బాబు వివరిస్తూ ప్రజలను చైతన్య ఫర్చారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ,పోలీసు సిబ్బంది,మహిళలు,గ్రామస్తులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన టీడీపీ నాయకుడు మహేంద్ర



**బొమ్మనహాల్ ఏప్రిల్ 13 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని వడ్డే వీధి నివాసి వడ్డే సుశీలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో సమాచారం అందుకున్న మండల టిడిపిసీనియర్‌నాయకుడు కొత్తపల్లి మహేంద్ర సోమవారం తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు.ఈసందర్బంగాఅయన మాటాడుతూఆరోగ్యంతోబాధపడుతున్న సుశీలమ్మకు చికిత్స నిమిత్తంవైద్యపరీక్షలు చేయించు కోవాలని తన వంతుగా ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు

– డాక్టర్ దినకర్



**మడకశిర,ఏప్రిల్ 13,మనంన్యూస్:** భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతోత్సవం సందర్బంగా యావన్మశీది ప్రజలకు చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.దినకర్ పేరు పేరున ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూఅణచివేతను ఎదుర్కొని చరిత్రను సృష్టించిన మహా నాయ కుడు, అవమానాన్ని ఆత్మగౌరవంగా మలిచిన మహా విప్లవకారుడు అంబేద్కర్ నన్నారు.అన్యాయానికి ఎదురు నిలబడి అజేయ నాయకుడిగా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనకే సొంతం అన్నారు.చీకటిలో మగ్గుతున్న కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహా జ్యోతి అంబేద్కర్ నన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలు వలకు జీవం పోసిన మహానాయకుడు బాబా సాహెబ్ అన్నారు.వారు కేవలం ఒక వ్యక్తి కాదనిఒక ఉద్యమం, ఒక స్వరం, ఒక విప్లవంనన్నారు. సమానత్వం కోసం,స్వేచ్ఛ కోసం,మన హక్కుల కోసంతన జీవితాన్ని అర్పించిన మహా యోధుడి ఆశయాలుమన హృదయాల్లో జ్వాలలా రగలాలన్నారు. వారు చూపిన మార్గం మనకు దిశగా మారాలన్నారు.అన్యాయానికి ఎదురు నిలబడటం,మన హక్కుల కోసం పోరాడటంఅదే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఆ మహానుభావుడి 135 వ జయంతి వేడుకలు సందర్బంగాఆ మహామనిషికి శతశత నమనాలతో డాక్టర్ దినకర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు.

# జిల్లా కలెక్టర్ ఆనంద్ ను కలిసిన డాక్టర్ నల్లాని రాజేశ్వరి



**అనంతపురం, ఏప్రిల్ 13 మనంన్యూస్ :** ప్రముఖ సామాజికవేత్త, కేంద్ర ప్రభుత్వ "రాజ్యమహిళా సన్మాన్" అవార్డు గ్రహీత, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ నల్లాని రాజేశ్వరి సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. తాను రాసిన వ్యాససంపుటి "సాధికారత", కవితా సంపుటి "బంగారుతల్లి" పుస్తకాలను కలెక్టర్ కు బహుకరించారు. బాలికా విద్య, బాలల హక్కుల పరిరక్షణ, మహిళా సాధికారత అంశాలపై తాను సాగిస్తున్న కృషిని రాజేశ్వరి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమె సేవలను అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం



**చెన్నేకొత్తపల్లి ఏప్రిల్ 13 మనంన్యూస్:** స్థానిక మండల కేంద్రము నందు ఉన్న అంగన్వాడీ కేంద్రం నందు పిడి ప్రమీల దేవి, సిడిపిఓ కవితా దేవి సూచనలతో పోషణ్ పక్వాడ కార్యక్రమం సూపర్వైజర్ ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సూపర్వైజర్ ప్రశాంతి అంగన్వాడీలకు,గర్భిణీలకు అవగాహన కల్పిస్తూ పోషన్ పక్వాడా కార్యక్రమము ఏప్రిల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని లబ్ధిదారులకు తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలోని ఆరోగ్యవంతమైన బిడ్డను మరియు తల్లిని అందరికీ పరిచయం చేసి సాధారణ బరువు ఉన్న పిల్లల తల్లుల ద్వారా తక్కువబరువు ఉన్నపిల్లలతల్లులకుఅవగాహన కల్పించడం జరిగింది. అలాగే పాత కాలంలో పిల్లలకు పెట్టె తృణ ధాన్యాల జావలు, రాగులు , జొన్నలు సజ్జలు వంటిఆరోగ్యకరమైన ధాన్యాలతో పాటుస్థానికంగా దొరికే ఆకుకూరలు తినడంవల్ల కలిగేప్రయోజనాలనువివరించడం జరిగింది. అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.



## బదలిపై వెళ్లిన ఆర్టీసీ మడకశిర డిఎం రంగబాష్యంకు ఘన సన్మానం

- కొత్త డిఎం ధర్మకీర్తికి ఘన స్వాగతం

**మడకశిర,ఏప్రిల్ 13,మనంన్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ బదలి పై వెళ్లిన రంగబాష్యంకు స్థానిక డిపోకుచెందినడ్రైవర్లు,కశీడక్టర్లు,సిబ్బంది యూనియన్ నాయకులు,తదితరులు కలసి శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.అదేవిదంగా మడక్ శిర కొత్త డిఎంగా జిల్లా కేంద్రమైన అననంతపురం లో డిపిటిఓగా పని చేస్తున్న ధర్మ కీర్తి సోమవారం తన పదవి బాధ్యతలను చేపట్టారు.కొత్తగా వచ్చిన డిఎంకు మడకశిర డిపో కమిటి యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు,సిబ్బంది,గ్యారేజ్ సిబ్బంది తదితరులు స్వాగతం పలికారు శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మడకశిర డిఎంగా విధులు నిర్వహించిన రంగబాష్యం సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, డ్రైవర్లు,కండక్టర్లు,సిబ్బంది,గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సిద్ధాంత బలం ఉంటేనే బీజేపీకి ప్రజాభిమానం..

- గ్రామ స్థాయిలో బలమైన కేడర్‌తోనే పార్టీ విజయం
- మోదీ ప్రభుత్వ పథకాలే పేదల అభివృద్ధికి దిక్సూచి మంత్రి సత్య కుమార్ యాదవ్
- తాడిమర్రి మండలం పత్రపల్లిలో బీజేపీ శిక్షణ మహా అభియాన్ కార్యక్రమం



**తాడిమర్రి, ఏప్రిల్ 13 మనంన్యూస్ :** సిద్ధాంత బలం ఉంటేనే బీజేపీకి ప్రజాభిమానమని, గ్రామస్థాయిలో బలమైన కేడర్‌తోనేపార్టీ విజయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. తాడిమర్రి మండలం, పత్రపల్లి గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తాడిమర్రి బీజేపీ మండల అధ్యక్షులు దేవర రాము అధ్యక్షతన నిర్వహించిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్ 2026, కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి,ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులుపెద్దసంఖ్యలోహాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలు సిద్ధాంత పరంగా బలంగా ఉండడం పార్టీ ఎదుగుదలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రజలతో నిత్యం అనుబంధం పెంచుకొని గ్రామ స్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల మధ్య పనిచేసే కేడర్ ఉన్నప్పుడు మాత్రమే పార్టీ ప్రజల విశ్వాసాన్ని పొందుతుందన్నారు. రెండు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశ వ్యాప్తంగా బలమైన శక్తిగా ఎదగడం పార్టీ సిద్ధాంతాల బలానికి నిదర్శనమని తెలిపారు. గతంలో బాంబు దాడులు జరిగే పరిస్థితులు ఉండగా, ఇప్పుడు దేశంసురక్షితంగామారిప్రజలు స్వేచ్ఛగా ఎక్కడికైనా వెళ్లి వచ్చే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కాబట్టి భారతీయ జనతా పార్టీ ఒక సాధారణ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, దేశ అభివృద్ధి, జాతీయత, సేవా భావంతో ముందుకు సాగుతున్న జాతీయ ఉద్యమమని ఆయన పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తలు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం(ఇంటెగ్రల్ హ్యూమానిజం) సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని మంత్రి సూచించారు. సమాజంలోని ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు చేరేలా పనిచేయడం బీజేపీ లక్ష్యమని వివరించారు. ఈ ప్రశిక్షణ కార్యక్రమాలు కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి బాధ్యతలు ప్రజలతో సంబంధాలను బలోపేతం చేసే విధానాలపై అవగాహన కల్పించేందుకు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా మరుగుదొడ్ల నిర్మాణం, పరిశుభ్రత కార్యక్రమాలు విజయవంతంగా అమలు కావడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు. అలాగే కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పలు కీలక పథకాలను అమలు చేస్తోందని మంత్రి అన్నారు. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, జల్ జీవన్ మిషన్, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాల ద్వారా కోట్లాది ప్రజలు లబ్ధి పొందుతున్నారనివివరించారు.ప్రతికార్యకర్త గ్రామ స్థాయిలోప్రజలసమస్యలనుగుర్తించివాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని మంత్రి సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమాజంలో సానుకూలమార్పుకు దోహదపడేలా పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.



# 84 కుటుంబాలకు ఊరటనిచ్చిన ప్రభుత్వం

- రూ. 29 లక్షల సహాయం
- మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరంఅర్బన్ ఏప్రిల్ 13, మనంన్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం పెద్ద ఉపశమనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 84 మంది లబ్ధిదారులకు, రూ.29,84,037 లక్షల విలువైన చెక్కులను మంత్రి స్వయంగా పంపిణీ చేయడం విశేషం. వైద్య చికిత్సల భారాన్ని భరించలేక ఇబ్బం దులు పడుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయో గకరంగా మారింది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అనారోగ్యం అనేది ఎప్పుడైనా, ఎవరికి అయినా ఎదురయ్యే అనూహ్య పరిస్థితి అని, అటువంటి సందర్భాల్లో కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా ప్రభుత్వం అండగా నిలవడంచాలాముఖ్యమనిపేర్కొన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర వైద్య అవసరాలకు తక్షణ సహాయం అందించడం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమం ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా వైద్య సేవల విషయంలో ఎవరికీ నిర్లక్ష్యం జరగకుండా,అవసరమైనసహాయంఅందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ తరహాకార్యక్రమాలుకొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సహాయ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల కుటుంబాలకు కొంతైనా ఉపశమనం కలగడం తమకుఆనందాన్ని ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామనిహామీఇచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ వైద్య సేవలు మెరుగ్గా అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- 22నెలల్లో 359మందికి రూ.2.34కోట్ల సాయం అందించామన్న శ్రీరామ్



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 13 మనంన్యూస్ :** ఎన్టీఆర్ వైద్య సేవలను మెరుగ్గా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ధర్మవరం పట్టణం, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం రూరల్ మండలాలకు చెందిన 14మందికి రూ.5.19లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు సాయం అందుతోందన్నారు.ఎన్టీఆర్వైద్య సేవలు అందని సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది.. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ఈ 22నెలల కాలంలోనే ధర్మవరం నియోజకవర్గంలో తన ద్వారా 359మందికి రూ.2.34కోట్ల రూపాయల మేర సాయం అందించామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని.. ఆ సేవలకు ఎక్కడా ఆటంకం ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ దేవర పేరుతో వసూళ్లు

- మూగజీవాలు బలి కాకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చొరవ తీసుకోవాలని

బికేఎస్ నాయకుల విజ్ఞప్తి




**అనంతపురం, ఏప్రిల్ 13 మనంన్యూస్** : బుక్కరాయసముద్రం గ్రామంలో మే 12, 13 తేదీల్లో శ్రీ పెద్దమ్మ గ్రామ దేవత దేవరను నిర్వహిస్తున్నామని బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ నారాయణస్వామి మాజీసర్పంచ్‌కురుబలక్ష్మీనారాయణ తలారి నారాయణస్వామిబుల్లెరాము 20మంది సభ్యులుగా ఏర్పడి దేవర జరుపుతున్నామని .. మూగ జంతువుల బలి కోసం ఇంటింటికి వెళ్లి ఒక్కో ఇంటి నుంచి రూ. 2000 లు రూపాయల చొప్పున లక్షలాది రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్నారని బుక్కరాయసముద్రానికి చెందిన మాజీ జడ్పిటిసి పెద కొండయ్య, వైఎస్ఆర్సిపి ఆదినారాయణ ఇతర పార్టీ నాయకులు మనోహర్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మే 12, 13వ తేదీన శ్రీ పెద్దమ్మ గ్రామ దేవర అర్ధరాత్రి 12 గంటల సమయంలో మంగళవారం హనుమాన్ జయంతి రోజునే దాదాపు 24 వేల పైచిలుకు మూగజీవాలైన దున్నలు, పొట్టేలు, గొర్రెలు కోళ్ళు బలి అవుతాయని, మూగజీవాలు జంతువులు బలి కాకుండా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ చూపి జంతుబలి జరగకుండా ఆపాలని సూర్యనారాయణ రెడ్డి ఎస్ నారాయణస్వామి మాజీ సర్పంచ్ కురుబ లక్ష్మీనారాయణ తలారి నారాయణస్వామి బుల్లె రాము 20 మంది కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# తడి, పొడి చెత్త పై శిక్షణ కార్యక్రమం



**బొమ్మనహాల్ ఏప్రిల్ 13 మనంన్యూస్** : మండలంలోనిఉంతకల్లు గ్రామంలో చెత్త నుండి సంపద సేవ కేంద్రం వద్ద పంచాయతీ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో తడి పొడి చెత్తపై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి పొడి చెత్తపై ప్రతి ఒక్కరూ అవగాహనకలిగి ఉండాలని, పారిశుద్ధ్య పనితీరు మెరుగుపరచడంలో పంచాయతీకార్యదర్శులు, పరిస్థితికార్మికులు చురుగ్గా పనిచేయాలని పనితీరు మెరుగుపరచడంలో ప్రజలలోసానుకూల అభిప్రాయాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఆర్సి అసిస్టెంట్ కోఆర్డినేటర్ మాధవి, అబ్జర్వర్ అమర్నాథ్ రెడ్డి, స్పెషల్ అధికారి తాసిల్దార్ మునివేలు , డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ,ఉంతకల్లు పిడిఓ పల్లవి, డిపిఆర్‌సిపి సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాల గుర్తింపు రద్దు చేయండి

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 13 మనంన్యూస్** : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి రఘు మేడ్జ్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఆర్డీవో కార్యాలయం వద్ద పి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది సూపర్డెంట్ గోపాల్ గారికి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనమే ప్రభుత్వాన్ని మరొకవైపు విద్యార్థులను మోసం సైనిక్ స్కూల్, నవోదయ,రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ఐఐటి జేఈఈ నీట్ ఒలంపియాడ్ వంటి పేర్లతో రంగురంగుల కరపత్రాలతో మరియు బ్యానర్ల రూపంలో ముందస్తు అడ్మిషన్లు ప్రచారాలు చేపడుతున్నటువంటి పాఠశాల రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నందకిషోర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు



# ప్రజాసమస్యల ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి

- అధికారులకు బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు ఆదేశం
- చిలమత్తూరులో ప్రత్యేక గ్రీవెన్స్ సదస్సు



**చిలమత్తూరు, ఏప్రిల్ 13, మనంన్యూస్ :** గ్రీవెన్స్‌లలో ప్రజాసమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్సులు వీరయ్య, బాలాజీ ఆదేశించారు. మండలంలోని ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి మండల కేంద్రములో ప్రజా సమస్యల పరిష్కార ప్రత్యేక వేదికను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణ పీఏలు వీరయ్య, బాలాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రజలసమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి,సంబంధించిన అధికారులకు అప్పగించారు. వెంటనే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ సదస్సులో ప్రజలవద్దనుండి 90 అర్జీలు అందినట్లు అధికారులుతెలిపారు.వీటిలోబాధితులు అత్యధికంగా రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదు చేశారు. 90 అర్జీల్లో 70 వరకు రెవెన్యూ సమస్యలపైనే ఉన్నాయి. మిగిలినవి 4 ఎంపీడీఓ పరిధిలో, మరో 4 తాగునీటి సమస్యలపై, 5 విద్యుత్ సమస్యలు, మరో 7 అర్జీలు ఇతర సమస్యలపై వచ్చాయి. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హరికృష్ణ బాలాజీ, తహసీల్దార్ మనోజ్ కుమార్, టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, కో ఆర్డినేటర్ రంగారెడ్డి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు గంగాధర్, శ్రీదేవి, జనసేన చిన్న ప్రవీణ్, టీడీపీ సీనియర్ నాయకులు అంజినప్ప, గౌరీశంకర్, లక్ష్మీ నారాయణ యాదవ్, అశ్వర్థప్ప , నందీశప్ప, జనసేన రమణ, విశ్వనాథ్ రెడ్డి, చెన్నమ్మ, శంకర్ రెడ్డి, మంజునాథ్, చంద్ర మోహన్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, నారాయణ స్వామి, లక్ష్మీదేవి, విజయలక్ష్మి తదితర కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# బాలల హక్కులపై చైతన్య సదస్సులు

వి.సి.ని కోరిన డా. నల్లాని రాజేశ్వరి

**ఎస్కేయూ, ఏప్రిల్ 13 మనంన్యూస్** : రేపటి పౌరులైన నేటి బాలల సమగ్రాభివృద్ధి దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమని ప్రముఖ సామాజిక కార్యకర్త, భారత ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ చైర్ పర్సన్ డా. నల్లాని రాజేశ్వరి అన్నారు. "మహిళా సాధికారత, బాలల హక్కులు – చట్టాలపై" విద్యార్థులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ మేరకు సోమవారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతికుమార్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విసితో రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ బాబు,పరీక్షలవిభాగం సంచాలకులు, సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.వి. రమణ లతో కలిసి చర్చించారు.బాలల హక్కుల రక్షణకు సంబంధించి భారతదేశంలోకొన్నిముఖ్యమైన చట్టాలు ఉన్నాయన్నారు. జువెనైల్ జస్టిస్ (సంరక్షణ మరియు రక్షణ) చట్టం (2000, 2015లో సవరించారు), బాల్య వివాహ నిషేధ చట్టం (2006), లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (2012), బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం (1986) ఉన్నాయన్నారు. ముఖ్యంగా జువెనైల్ జస్టిస్ (సంరక్షణ మరియు రక్షణ) చట్టం (2000, 2015లో సవరించారు) గురించి వివరించారు. ఈచట్టంబాలల సంక్షేమం, రక్షణ, పునరుద్ధరణకు సంబంధించిన అంశాలను కలిగి ఉందన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం (2006) ఎంతో కీలకమైందన్నారు. ఈ చట్టం బాల్య వివాహాలను నిషేధించి, వాటిని పూర్తిగా నివారించేందుకు తగిన చర్యలు తీసుకుందన్నారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (2012) బ్రహ్మాస్త్రం వంటిదన్నారు. లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించడానికీ,బాధితులకు సహాయం అందించడానికీ, నేరస్థులకు శిక్ష విధించడానికీ రూపొందించారనిచెప్పారు.బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం (1986) బాలల శ్రమను నిషేధించి,బాలకార్మికులకురక్షణ కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం, పిల్లలకు సమానత్వం, వివక్షతకు వ్యతిరేకంగా రక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ, చట్టబద్ధమైన ప్రక్రియ హక్కులు ఉన్నాయన్నారు.6నుండి14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బిడ్డకు విద్య ప్రాథమిక హక్కుగా ఉందన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు పిల్లల హక్కుల రక్షణ కోసం పనిచేస్తున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి బాలల హక్కులపై కన్వెన్షన్ ప్రకారం, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరినీ చిన్నపిల్లలుగా పరిగణిస్తారనీ డా. నల్లాని రాజేశ్వరి వివరించారు. నల్లాని విజ్ఞప్తికి వి.సి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రామ్ గోపాల్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిఈఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తదితరులు పాల్గొన్నారు



# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి : వైద్యులు శ్రీ లక్ష్మి

**బొమ్మనహాల్ ఏప్రిల్ 13 మనం న్యూస్ :** మండల కేంద్రం లోని ఆర్‌డిటి కాలనీలో వైద్యులు చల్లా శ్రీలక్ష్మి వైద్యాధికారి ఆధ్వర్యంలో వడదెబ్బ పైన అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 11 వరకే ఎండలో తిరగ వలెనని 11 తరువాత తిరగరాదని ఉదయమే పనులు ముగించుకుని ఇళ్లు చేరాలని నీరు బాగ తాగాలని ఇంట్లో దొరికే ద్రవ పదార్థాలు తాగాలని ఎండలో తిరగాల్సి వస్తే కాటన్ దుస్తులు తెల్లని టోపి టవల్ తడి చేసుకుని తలపై వేసుకుని తిరగాలని, ఎవరైనా వడదెబ్బకు గురి ఐతే మొదటగా నీడకు తీసుకొచ్చి బట్టలు వదులు చేసి గాలి అడేల చేసి చల్లని నీటిలో టవల్ అద్ది వళ్లంతా తుడవాలి తాడిగుడ్డ వైద్యం చెయాలి వేసవి కాలంలో మాంసాహారం తగ్గించాలని, అలాగే శరీరంలో నీరుతగ్గి నీరసం కల్లుతిరగడం అనిపిస్తే ఓఆర్ఎస్ ద్రావణం లీటర్ కాచి చల్లార్చిన నీటిలో ఒక పొట్లం కలుపుకుని తాగాలని ఈ పొట్లం ఒకరోజుకి ఒకటే కలుపుకోవాలి అని తెలిపారు.ఆసుపత్రికి పోయే లోపు ప్రథమ చికిత్సలో బాగంగా ఇది వాడాలని, ఈఓర్‌స్ పొట్లాలు ఆశాల దగ్గర అంగన్వాడీ కార్యకర్తల దగ్గర దొరుకునని ఒకవేళ దొరకని పక్షంలో ఓర్‌టీ మన ఇంట్లోనే తయారు చేసుకోవాలో అవగాహన కల్పిస్తూ కమ్యూనిటీ హెల్త్ అధికారి యన్ .ఈశ్వరయ్య చేసి చూపించారు. ఒక పెద్ద గ్లాసులో మంచి నీటిని తీసుకుని చిటికెడు వుప్పు చారెడు పంచదార తీసుకుని అవి కరిగెలాగ చంచతో కలిపి అందరికీ రుచి చూపించారు రుచి ఎలావుందీ అని అడిగారు మన కంటి నీరు లా వుందని అందరూ చెప్పారు, అందరువడదెబ్బజాగ్రతలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హెల్త్ సూపర్ వైజర్ రుక్మిణి, ఏ ఎన్ ఎం భాగ్యశ్రీ ఆశలు మధులత, రంగవేని అంగవాడి కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**అనంతపురం, ఏప్రిల్ 13 మనంన్యూస్ :** యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్) ఓటర్ల సమగ్ర నివేదికపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక యూజేఏసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేలుకో ఆంధ్రప్రదేశ్ కోకన్వీనర్ కేఎం అబ్దుస్ సుబహాన్ హాజరై మాట్లాడారు. ఎసఐఆర్ అనేది ఎన్నికల సంఘం నిర్వహించే నిరంతర ప్రక్రియ అని, అయితే ప్రస్తుతం కులం, మతం, పార్టీల పరంగా విభజించబడిందా.. అనే విధంగా మారిపోయిందా.. అనేలా విమర్శలు వెల్లువెత్తుతున్నాయని, ఈ ప్రక్రియలో మరణించిన, డబుల్ ఓటర్లను తొలగించి, కొత్తగా చేర్పులు జరుగుతాయని, కానీ ఇప్పుడు కొన్ని వర్గాలను టార్గెట్ చేసుకొని ఎసఐఆర్ నిర్వహించడం జరుగుతుందని ఆరోపణలు రావడం దురదృష్టకరమన్నారు. కాబట్టి ప్రజలందరూ ఎసఐఆర్ యొక్క స్వరూపాన్ని అర్థం చేసుకొని అవగాహన చేసుకుని సంబంధిత బిఎలఓలకు మీ యొక్క గుర్తింపు కార్డులను ఇచ్చి ఓట్లను మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా ఈ ప్రక్రియని నిర్వహించాలని ఈ సందర్భంగాఆయనకోరారు.కార్యక్రమంలో యూజేసీ కన్వీనర్ జాఫర్, నగర మాజీ మేయర్ వసీమ్, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, బాబాషా, వైసీపీ నాయకులు రఫీ, జావేద్, జమైత్ ఏ ఇస్లామీ సభ్యులు హాజీపీరా, నవాజ్, రఫీ, హస్సన్, ఫిరోజ్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ పాఠశాల హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్




- పిల్లలకు అత్యుత్తమ విద్యా సదుపాయాలు కల్పిస్తున్న పాఠశాలగా గుర్తింపు
- 2026 విద్యా సంవత్సరానికి జాతీయ ఉత్తమ పాఠశాల అవార్డు
- బెంగళూరులో పురస్కారాన్ని అందుకున్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సీ.ఈ.ఓ ప్రతాప్ రెడ్డి

**అనంతపురం ఏప్రిల్ 13 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాకు చెందిన "హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్" విద్యా రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచి 2026 సంవత్సరానికి గాను "నేషనల్ స్కూల్ అవార్డ్స సమిట్"లో బెస్ట్ ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ అవార్డును అందుకుంది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును బెంగళూరులో నిర్వహించిన "నేషనల్ స్కూల్ అవార్డ్స సమిట్" కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధి పి. ప్రతాప్ రెడ్డి స్వీకరించారు. దేశవ్యాప్తంగా వివిధ విద్యా సంస్థల మధ్య ఈ అవార్డు పొందడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల సీఈఓ ప్రతాప్ రెడ్డి,జీఎం.రామసుబ్బారెడ్డి, ఏ.జీ.ఎం శంకర్ అన్నారు. హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా వసతులు మరియు సృజనాత్మక కార్యక్రమాలు అందిస్తూ పాఠశాల ముందంజలో నిలుస్తోంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచింది. ఈ సందర్భంగాపాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉత్తమమైన విద్యా వాతావరణం కల్పించడం తమ లక్ష్యం అన్నారు. ఈ అవార్డు తమ కృషికి గుర్తింపుగా భావిస్తు న్నా మని సీఈఓ ప్రతాప్ రెడ్డి, జీఎం. రామసుబ్బారెడ్డి, ఏ.జీ.ఎం శంకర్ నారాయణ తెలిపారు. ఈ విజయంతోఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు, విద్యార్థులుఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.







# గ్రామస్థాయి నుండి వినియోగదారుల సంఘాల బలోపేతమే లక్ష్యం

▪ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు సురేష్ కుమార్ ▪ ధర్మవరంలో వినియోగదారుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**ధర్మవరం ఏప్రిల్ 13 మనంన్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల సంఘాలను గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యమని రాష్ట్ర వినియోగ దారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి. సురేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గల మండల వినియోగదారుల సమాచార కేంద్రంలో ధర్మవరం వినియోగదారుల సంఘం ఎన్నికలు జరిగాయి. కార్యక్రమానికి రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ సురేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వినియోగదారులను చైతన్య పరిచేం దుకు కరపత్రాలు అందజేయాలన్నారు. తద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.వారికి ఏవైనాసమస్యలుఉంటేదగ్గరలోఉన్న వినియోగదా రుల సమాచార కేంద్రాలకు వెళ్లి వారి సమస్యలను విన్నవించుకోవచ్చన్నారు.ఏదైనా వస్తువు కొని వ్యాపారులచేతిలో మోసపోయిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా ధర్మవరం వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా చిన్న తంబి చిన్నప్ప, ప్రధాన కార్యదర్శిగా గుర్రం వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా ఎజ్జన్న, సెల్వరాజ్, జాయింట్‌సెక్రటరీగాపల్లెం జనార్ధన, కోశాధికారిగా సుబహాన్,గౌరవాధ్యక్షులుగాగోవిందప్పలు ఏకగ్రీ వంగా ఎన్నిక అయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య సభ్యురాలు నారాయణమ్మ, జిల్లా వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులుపోలాప్రభాకర్,మండల వినియోగదా రుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో కొత్తగా మరిన్ని ఎంజేపీ స్కూళ్లు

▪ రూ.500 కోట్లతో ఎంజేపీ స్కూళ్లకు శాశ్వత భవనాలు ▪ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి ▪ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అనంతపురం ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి :** విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి వస్తున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో కొత్తగా మరిన్ని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎంజేపీ స్కూళ్లలో క్రీడల ప్రోత్సాహానికి స్పోర్ట్స్ కిట్లు కూడా అందజేయ నున్నామన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గం వత్స వాయి మండల కేంద్రంలో ఉన్న ఎంజేపీ బాలుర స్కూల్ ను స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి మంత్రి సవిత సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశిం చి ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య కోసం తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధా న్యతను ఇస్తోందన్నారు. ముఖ్యంగా బీసీ బిడ్డల విద్యకు రూ.వందల కోట్లు వెచ్చిస్తోందన్నారు. బీసీ బిడ్డలకు



నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో మంత్రి నారా లోకేశ్ సన్న బియ్యం అందజేస్తున్నా న్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు బిడ్డలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పునఅందజేశామన్నారు.డాక్టర్‌సర్వేపల్లి రాధా కృష్ణన్‌పేరుతో విద్యామిత్రకిట్లుఅందజేశా మన్నారు. హాస్టళ్లు, గురుకులాల్లో పరిశుద్ధమైన తాగు నీటికి ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. బీసీ బిడ్డలకు ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు.స్పోర్ట్స్ కిట్లు అందజేస్తాం... రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నడిచే గురుకులాల్లో ఎంజేపీ గురుకులాల అత్యుత్తమ ఫలితాలుసాధిస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు. అందుకే, రాష్ట్ర వ్యాప్తంగా ఎంజేపీ స్కూళ్లకు విద్యా ర్థులు,వారితల్లిదండ్రులనుంచి విపరీతమైన ఆద రణ లభిస్తోందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా మరిన్ని ఎంజేపీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులువిద్యతోపాటుక్రీడల్లోనూసత్తా చాటాలని, ఇందుకోసంస్పోర్ట్స్‌కిట్లుఅందజేయనున్నామ న్నారు. రూ.500 కోట్లతో ఎంజేపీ స్కూళ్లకు శాశ్వత భవ నాలు నిర్మించ నున్నామన్నారు. ఆరు ఎంజేపీ బాలి కలగురుకులాలనుఇంటర్మీడియట్ కళాశా లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లుమంత్రి సవిత వెల్లడించారు.

# ప్రాణాలకు పునర్జన్మనిచ్చిన మంత్రి సేవలు
## కృతజ్ఞతలతో కుటుంబం



**ధర్మవరం అర్బన్,ఏప్రిల్ 13, మనం న్యూస్ :** రాష్ట్రప్రజల ఆరోగ్య భద్రత కోసం అంకితభావంతో పనిచేస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు సత్య కుమార్ యాదవ్ సేవలు మరోసారి ప్రజల ప్రశంసలు పొందుతున్నాయి. ప్రజల పట్ల బాధ్యత, మాన వతా దృక్పథం, తక్షణ స్పందన ఈ మూడు లక్షణాలతో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకు టున్నారు. కదిరి పట్టణానికి చెందిన ఎం. చరణ్ కుమార్ ఇటీవల గుండె సమస్యతో తీవ్రంగా బాధపడుతున్న సమయంలో, మంత్రిచొరవతో హార్ట్ ట్రాన్స్‌ప్లాం టేషన్ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యి, ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకున్నారు. ఈ సందర్భంగా, చరణ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయానికి వచ్చి మంత్రి సత్య కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో తక్షణ స్పందనతో సహాయం చేసి తమ కుమారుడికి కొత్త జీవితం ప్రసాదించినందుకుకుటుంబసభ్యులు భావోద్వే గంతో మంత్రిని అభినందించారు. మా కుమారుడికి పునర్జన్మనిచ్చిన దేవుడు మీరుఅ మీ సహాయం జీవితాంతం మర్చిపోలేం అంటూ చరణ్ కుమార్ తల్లిదండ్రులు మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి మాన వతా దృక్పథం మరియు వేగవంతమైన చర్యల వల్లే ఈ రోజు తమ కుమారుడు సురక్షితంగా ఉన్నాడని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడటంతన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని, అవసరమైన ప్రతి ఒక్కరికీ ఉత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధా న్యమని, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తమ కార్యాలయం ప్రజలకు అందగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓప్లాంట్ కు మరమ్మత్తులు



**బొమ్మనహాల్ ఏప్రిల్ 13 మనంన్యూస్ :** మండలంలోని ఉంతకల్లు గ్రామం లో రుక్మిణి పాండురంగ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆర్వో మరమ్మత్తులు కొరకు దాదాపు 25వేల నుండి 30వేలరూపాయలవరకు ఖర్చు చేసి రిపేర్ చేయించారు. ఈనేపథ్యంలోపిల్లలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున, హాలో ప్రధానోపాధ్యా యులు చంద్ర నారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన విద్యాఅధికారి



**బొమ్మనహాల్ ఏప్రిల్ 13 మనంన్యూస్ :** మండలంలోని ఉంతకల్ గ్రామం లోని స్థానిక ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మధ్యాహ్నం భోజన (డొక్కా సీతమ్మ )పథకాన్ని మండల విద్యాధికారి మల్లికార్జున సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలిం చారు.నాసిరకం భోజనం తయారు చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కావున మెనూ ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసారు.కోడిగుడ్లు తప్పకుండా పిల్లలకి అందించాలని మెనూ ప్రకారం నాణ్య మైన భోజనం అందించాలని సూచించారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



**హిందూపురం (మనంన్యూస్) ఏప్రిల్ 13:** హిందూపురం పట్టణం శ్రీ కంఠపురంలో వెలిసిన శ్రీ కంటేశ్వర అయ్యప్ప స్వామి ఆలయంతో నూతన ధ్వజస్తంబా ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. ప్రాతః కాలంలోనే స్వామి వారికి విశేష అభిషేకములు అర్చనలు వేదమంత్రోచ్ఛారణతో వివిధ దేవతా హోమాలు నిర్వహించారు. అలాగే ఆలయం విశిష్టత కోసం ఆలయం ముందు శాస్త్రోత్తంగా ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. హోమాలు అనంతరం పూర్ణాహుతి స్వామి మూలవిరాట్ కు మహా మంగళహారతి గావించి తీర్థప్రసాదాలు అందించారు. భట్టదుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ అనిల్ కుమార్ ,ధ్యజస్తంభ, సేవకులు రాణి కృష్ణ, వెంకటేష్, గురు స్వాములు లింగప్ప, నాగరాజు, ప్లేట్ల వెంకటేష్, బీజేపీ నాయకులు పార్థసారథి ,మాజీ కౌన్సిలర్ గిరీష్, మంజుల, దుర్గా నవీన్, సాగు నీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్ , భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని శవం లభ్యం



**కదిరి రూరల్ ఏప్రిల్ 13 మనం న్యూస్** తలుపుల మండలం పరిధిలోని ఓదులపల్లి గ్రామ శివార్లలో గుర్తు తెలియని శవాన్ని కనుగొన్నట్లు పోలీసులు తెలిపారు ఈ శవం మగ వ్యక్తి శవమై పడి ఉన్నాడు ఇతని వయస్సు సుమారు 35 సంవత్సరాలు ఉండవచ్చు ఈ గుర్తుతెలియని శవాన్ని ఎవరైనా తెలిస్తే వారి బంధువులకు తెలియజేసి కది రూరల్ సి ఐ కార్యాలయంలో సంప్రదించాలని పోలీసులు తెలిపారు ఎక్కడైనా వ్యక్తి మిస్సింగ్ అయినట్లు కేసు నమోదు అయి ఉంటే రూరల్ సి ఐ ను సంప్రదించాలని రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు లేదా కింది నెంబర్ కు సంప్రదించాలన్నారు
కదిరి రూరల్ సీఐ 9440796853.

## డాక్టర్ పార్థివ దేహానికి నివాళులు



**కదిరి రూరల్ ఏప్రిల్ 13 మనంన్యూస్** మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ళ గ్రామంలో నివాసం ఉండే త్యార్ల డా నిహన అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వి ప్రణీత్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి లింగాల కృపాకర్ రెడ్డి కౌన్సిలర్లు మహమ్మద్ ఆవుల స్వామి వైసీపీ నాయకులు యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు ఘనంగా సన్మానం

**కదిరి రూరల్ ఏప్రిల్ 13 మనం న్యూస్ :**సత్యసాయి జిల్లా కదిరి మండలానికి చెందిన సద్దపల్లి



జైనులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపిక కావడంతో వైసిపి నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి కదిరి ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ కు రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపికైన జైనులను వైసిపి నాయకులు సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి ప్రణీత్ రెడ్డి రాష్ట్ర మున్సిపల్ వింగ్ కార్యదర్శి లింగాల కృపాకర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి లింగాల మధుసూదన్ రెడ్డి ఎంపీపీలు అమర్నాథ్ రెడ్డి కొక్కంటి శ్రీనివాసులు నాయుడు మండల కన్వీనర్లు మణికంత నాయక్ రంగారెడ్డి పట్టణ కన్వీనర్ షేక్ బాబ్జాన్ మాజీ సర్పంచులు



ఎంపీటీసీలు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పాలగిరి రోషన్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం విజేతగా నిలిచాడు



**నంబుల పూలకుంట ఏప్రిల్ 13 మనం న్యూస్:** మన మండలం నివాసి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాసిం సాహెబ్ కుమారుడు. పాలగిరి రోషన్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. పోటీ ప్రపంచంలో సొంత కృషితో తల్లిదండ్రులు ప్రోత్సాహముతో కఠినమైన పోటీ పరీక్షలు విజేతగా నిలచడంతో తల్లిదండ్రులు బంధులు ఉపాధ్యాయులు జర్నలిస్టు లు అభినందనలు తెలియజేశారు.

## పుట్టపర్తి కలెక్టరేట్‌లో పోషణ్ పక్వాడా...

# ఘనంగా వెల్ బేబీ షో నిర్వహణ

**-పిల్లల ఆరోగ్యవృద్ధికి పౌష్టికాహారం అత్యంత కీలకం...**

**-ఆర్డీవో సువర్ణ...**




**పుట్టపర్తి ఏప్రిల్ 13 మనం న్యూస్:** శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడి ప్రమీల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాల భాగంగా పుట్టపర్తి కలెక్టరేట్‌లో వెల్ బేబీ షోను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో సువర్ణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యవృద్ధికి సమతుల్యమైన పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని తెలిపారు. పిల్లలకు సరైన సమయంలో సరైన ఆహారం అందిస్తే వారు వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఆరోగ్యంగా ఎదుగుతారని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.
వెల్ బేబీ షోలో పాల్గొన్న చిన్నారులను ఆరోగ్య ప్రమాణాల ఆధారంగా పరిశీలించి, ఉత్తమంగా ఎదుగుతున్న పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లుల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.
ఐసిడిఎస్ పిడి ప్రమీల మాట్లాడుతూ, పిల్లలకు రెండు సంవత్సరాల వయస్సు వరకు చక్కెర పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. తక్కువ ఉప్పు, తక్కువ నూనెతో తయారైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, సీజన్‌కు అనుగుణంగా లభించే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తప్పనిసరిగా ఆహారంలో భాగం చేయాలని చెప్పారు. జంక్ ఫుడ్‌ను పూర్తిగా దూరంగా ఉంచాలని, ఇది పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

# పోలీసు జమిందార్ యువ పోలీసులకు స్ఫూర్తిదాయకం

**-స్వచ్ఛందంగా పదివిరమణ పొందిన**
**-జమెదారు ,బివి, సూర్యనారాయణ.**
**-పోలీస్ కార్యాలయంలో జమెదారుకు, ఆయన సతీమణికి పోలీసులు ఘన సన్మానం**



కుందుర్పి ఏప్రెల్ 13 మనం న్యూస్ ; పోలీసు విధి నిర్వహణలో 34 ఏళ్ళు సర్వీసులో ఎక్కడా కూడా మచ్చలేని ప్రయాణం కొనసాగిన ఆయన నేటి యువత పోలీసులకు కుందుర్పిలో పనిచేసిన జమేదార్, బివి, సూర్యనారాయణ స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు, యస్,ఐ, పోలీసులు అన్నారు. మండల కేంద్రమైన కుందుర్పి పోలీస్ స్టేషన్లో ప్రస్తుతం పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బివి, సూర్య నారాయణ సోమవారం స్వచ్ఛందంగా పోలీస్ అధికారి ఎస్సై జి, మహేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా స్వచ్ఛదంగా పదవి విరమణ పొందారు. తొలత ఆయనకు కార్యాలయంలో ఆయనకు సతీమణి ఇరువురుకి పోలీసులు దుశాలువ కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఎస్ఐ మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ .మండల పోలీస్ స్టేషన్ లో సోమవారం చాలా అరుదైన ఘటన చోటుచేసుకుందని చెప్పారు. తద్వారా హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ 1992లో ఉద్యోగం లో ప్రవేశించిన అప్పటి నుంచి పోలీస్ విధి నిర్వహణలో సుదీర్ఘంగా త్రికరణ శుద్ధిగా కొనసాగారని గుర్తు చేశారు. నేటి ఆధునిక యుగంలో పోలీసు ఉద్యోగం ఎంతో ఒత్తిడి కూడుకున్న ఉన్న ఉద్యోగంను ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిర్ణయం తీసుకొని పదవి విరమణ చెందడం గర్వించదగ్గ విషయం అన్నారు .
ఆయన విధి నిర్వహణలో నిబద్ధ, క్రమశిక్షణ , విశేష కృషి ఆయన చేరవేసిన సేవలను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. విధులలో ఆయన హూందాతనంగా స్టేషన్కు వస్తే శోబన్ బాబులా చాలా శుభ్రంగా స్మార్ట్ గా ఉండేవాడని సహచర పోలీసు ఉద్యోగులు కొనియాడారు. అంతేకాకుండా వృత్తిపట్ల నిబద్ధతతో పాటు భక్తి మార్గం, ఆధ్యాత్మిక చింతన దిశగా అనుసరించి, ప్రకృతి పట్ల ఆయనకు వున్న అఫార అనుభవ అవగాహనతో ప్రజలతో అందరిని కలిసికట్టుగా మమేకమై వ్యవహరించడం చాలా ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై తో పాటు, పోలీస్ సిబ్బంది, పౌరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తప్పవు

**నల్లచెరువు, ఏప్రిల్ 13: మనం న్యూస్ :** మండల పరిధిలోని చెరువుల నుంచి జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై ఇరిగేషన్ ఏఈ ఆదెమ్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా కొన్ని ప్రాంతాల్లో అక్రమంగా మట్టిని తవ్వి తరలించిన ఘటనలను ఖండిస్తూ, అలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, చెరువులు వంటి



ప్రకృతి వనరులను కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇది పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే చర్య అని పేర్కొన్నారు. చెరువుల నుంచి మట్టి తీయడానికి ఎవరికి అనుమతి లేదని తెలిపారు. అక్రమంగా మట్టి తరలిస్తే రవాణాకు ఉపయోగించే జేసీబీలు, ట్రాక్టర్లు, టిప్పర్లను అక్కడికక్కడే సీజ్ చేయడంతో పాటు బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, ఎక్కడైనా అక్రమ మట్టి తవ్వకాలు లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రకృతి వనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం

**పుట్టపర్తి , ఏప్రిల్ 13 మనం న్యూస్ :**




కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలు నందు రెవెన్యూ మరియు భూ రికార్డుల ప్రక్షాళనపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు కీలక ఆదేశాలను జారీ చేసారు .ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యంపై జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యారు. ముఖ్యంగా ముదిగుబ్బ (71), కదిరి (03), బుక్కపట్నం (01) తహశీల్దార్ల లాగిన్లలో గడువు దాటిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న భూ రీ-సర్వే పనులను వేగవంతం చేయాలని, ఏప్రిల్ 30 నాటికి నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని ఆర్డీఓలను ఆదేశించారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో ధర్మవరం, కదిరి, కొత్తచెరువు మండలాలు 100శాతం లక్ష్యాన్ని చేరుకున్నాయి.జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ కోర్ట్ కాంప్లెక్స్ నిర్మాణానికి పుట్టపర్తి మండలంలోని కప్పలబండ (6 ఎకరాలు), బీడుపల్లి (6 ఎకరాలు) గ్రామాల్లో భూమిని గుర్తించడం జరిగింది. హిందూపురం, కదిరి ప్రాంతాల్లో కూడా కోర్టు భవనాలకు స్థల పరిశీలన పూర్తయ్యింది.పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఏపీఐఐసీకి కేటాయించిన భూముల మ్యుటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.'రెవెన్యూ వన్' ద్వారా భూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగ నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న 22ఏ నిషేధిత జాబితా అంశాలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ విజయసారధి, ఎస్‌డిసి శ్రీకర్,, ఆర్డీఓలు సువర్ణ, ఐజం శర్మ, ఆనంద్ కుమార్, ధర్మవరం ఇన్‌చార్జ్ ఆర్డీఓ సూర్యనారాయణ రెడ్డి, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.



# జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు పెద్దపీట

**- జిల్లా ఎస్పీ ఆదేశాలతో మహిళల రక్షణ, భద్రతలపై పోలీసుల అవగాహన కార్యక్రమాలు.**




**అనంతపురం. ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి:** జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. ఇందుకు స్త్రీరక్ష, శక్తి యాప్ ల సేవలు వినియోగించు కోవాలన్నారు. ఈ యాప్ ల ద్వారా క్రైం అగనెస్ట్ ఉమెన్ నేరాలను తగ్గిద్దామని ఎస్పీ పిలుపునిచ్చారు. సమస్యలను పోలీసు స్టేషన్ కు వెళ్లనీయ కుండా నెమ్మదిగా ఇంటి నుండే పరిష్కరించు కునేందుకు ఈ మెయిల్ ను వినియోగించు కోవచ్చన్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రత, రక్షణకు సంబంధించిన అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మహిళలకు నేరాల నుంచి ఎలా రక్షించు కోవాలి, ప్రమాద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలి వంటి విషయాలను వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన శక్తి యాప్, స్త్రీ రక్ష యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ యాప్‌ల ద్వారా అత్యవసర సమయంలో వేగంగా పోలీసులకు సమాచారం చేరవేయవచ్చని వివరించారు.స్త్రీరక్ష పోర్టల్"లో నమోదు చేసిన ఫిర్యాదులు వెంటనే జిల్లా ఎస్పీకి చేరడం మాత్రమే కాక సంబంధిత పోలీస్ స్టేషన్, సంబంధిత పోలీసు అధికారులకు కూడా తక్షణమే సమాచారం చేరుతుందన్నారు.దీంతో సమస్యలపై పోలీసులు వేగంగా స్పందించి, నిర్ధిష్ట సమయంలో పరిష్కారం అందించే అవకాశం లభిస్తుందన్నారు.ఇది మహిళలకు మరింత నమ్మకం,భద్రతాభావాన్ని కలిగిస్తోందన్నారు.ఈ సేవలు తప్పక వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, హక్కులు, పోలీసు శాఖ అందిస్తున్న ప్రత్యేక సేవలపై కూడా జిల్లా ఎస్పీ స్పష్టమైన సమాచారం అందించారు. మహిళలపై జరిగే వివిధ రకాల నేరాలను గుర్తించడం, వాటిని వెంటనే నివేదించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల దృష్ట్యా, సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలు, ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద లింకులు, కాల్స్, ఓటీపీ లను ఇతరులతో పంచుకోవద్దని ఆయన హెచ్చరించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కట్టడి చేయడానికి ప్రజల సహకారం అవసరమని జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. ఈ తరహా సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ అవగాహన కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాలు, ప్రజా ప్రదేశాలలో నిర్వహించడం జరుగుతోందన్నారు. కాగా మహిళలతో పాటు యువత, విద్యార్థులు, సాధారణ ప్రజలు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొని పోలీసు శాఖకు సహకరించారు.

# " జన్మనిస్తూ ఏ తల్లి మరణించరాదు"... జన్మించిన బిడ్డ మరణించరాదు

**- డిఎంహెచ్వో. ఫిరోజా బేగం...**

**పుట్టపర్తి ఏప్రిల్ 13 మనం న్యూస్ :** జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదని జన్మించిన ఏ శిశువు మరణించకూడదని డిఎంహెచ్వో ఫిరోజా బేగం వైద్య సిబ్బందికి సూచించారు. శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ ఫైరోజా బేగం అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ ప్రాంగణమునందలి సమావేశ భవనంలో మార్చి నెలలో సంబంధించినటువంటి మాతృ , శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు. వివిధ కారణాల వలన సంభవించినటువంటి మాతా శిశు మరణాల సమీక్ష కు ప్రసూతి వైద్య నిపుణులు ,డాక్టర్ శ్రీలత చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జోయల్ వెస్లీ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ భాగ్యలక్ష్మి ,డాక్టర్ సునీల్ డాక్టర్ నాగేంద్ర నాయక్ ,డి పి హెచ్ ఎం ఓ శ్రీమతి వీరమ్మ డిసిహెచ్ఎస్ మధుసూదన్, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆరోగ్య పరిరక్షణ ఆరోగ్య ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలను కేసులవారీగా మరణ కారణాలను వివరించారు. అనంతరం వైద్యాధికారులు సిబ్బంది తమ తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భవతులకు అవసరమైనటువంటి అందుబాటులో ఉన్న అన్ని పరీక్షలు తగిన సమయంలో చేసి ఇలాంటి ఇబ్బందులు ఉన్న ఎడల ఎప్పటికప్పుడు సంబంధిత ఉన్నత స్థాయి ఆసుపత్రులకు పంపి తల్లి బిడ్డ క్షేమం కొరకు అవసరమైనటువంటి అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భవతులలో హిమాగ్రాబిన్ పెంచుటకు అవసరమైన ఐరన్ పోలిక్ మాత్రలను క్యాల్షియం మాత్రాలను తప్పనిసరిగా ప్రతి గర్భవతికి అందజేయుట ఆరోగ్య సిబ్బంది బాధ్యతని సూచించడమైనది. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల నుండి అందించనున్న పౌష్టికాహారాన్ని ప్రతి గర్భవతి పుచ్చుకోవలసినదిగా వారి కుటుంబ సభ్యులకు తప్పనిసరిగా తెలియజేయలని అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. హిమోగ్లోబిన్ తక్కువ కలిగిన గర్భవతులకు అవసరమైనటువంటి సూది మందులను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు. గర్భవతి కాన్పు సమయంలో ఒక ఆసుపత్రి నుండి మరో ఆసుపత్రికి పంపవలసిన పరిస్థితుల్లో 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జన్యుపరమైన లోపాలతో, గర్భస్థ పిండ అనారోగ్య కారణాలు అనగా జన్మతః సంభవించు రుగ్మతల వలన సంభవించే మరణాలను ముందుగానే తల్లిదండ్రులకు వారి కుటుంబ సభ్యులకు సవివరంగా సహేతుకంగా తెలియజేసి అలాంటి పిండాలను సురక్షితంగా తీసి వేయించడమే మేలని సూచించారు. 18 సంవత్సరాల లోపల వివాహాలు చేయడం విన్నవయసులోనే గర్భం దాల్చా కూడదని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. చిన్న వయసులోనే గర్భం దాల్చుట తల్లి ప్రాణానికి ప్రమాదమని, " జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు - జన్మించిన ఏ శిశువు మరణించకూడదు " అన్న దృక్పథముతో వైద్యాధికారులు మరియు సిబ్బంది పనిచేసి మున్ముందు మాతా శిశు మరణాలను తగ్గించి సంబంధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించవలసినదిగా సూచించారు.




# కాశీ యాత్రలో గాయపడ్డ బి. యాలేరు గ్రామస్తులు

**గోపీగంజ్ టోల్ గేట్ సమీపంలో రోడ్డు ప్రక్కన వంట చేసుకుంటుండగా దూసుకొచ్చిన టిప్పర్.**
**ఏడుగురుకి గాయాలు.. ఆస్పత్రిలో చికిత్సలు.**
**వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత.**
**జిల్లా కలెక్టర్ తో మాట్లాడి స్వస్థలానికి చేరేలా చర్యలు.**





**అనంతపురం. ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి:** కాశీ యాత్రకు వెళ్లిన రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన పలువురు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించారు. వారికి మెరుగైన వైద్యం అందించి స్వస్థలానికి చేర్చే విధంగా చర్యలు చేపట్టారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన 48మంది గ్రామస్తులు బస్సులో కాశీయాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో భాగంగా కాశీ గోపిగంజ్ టోల్గేట్ కి 59 కిలోమీటర్ల దూరంలో ఒక రోడ్డు ప్రక్కన వంట చేసుకునేందుకు బస్సును ఆపారు. రోడ్డుకు దూరంలో వంట చేసుకుంటుండగా.. ఒక టిప్పర్ వాహనం వేగంగా వచ్చి వారి బస్సును ఢీకొంది.అంతేకాక బస్సు సమీపంలో వంట చేస్తున్న వారిపై దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ఏడు మంది గాయపడ్డారు. వెంటనే వారిని సమీపంలోని గోపీగంజ్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత అక్కడున్న యాత్రికులతో మాట్లాడి ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ దృష్టికి ఈ ప్రమాద ఘటనను తీసుకెళ్లి.. బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారిని స్వస్థలాలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తన మిత్రుడైన అక్కడి జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. బాధితులంతా క్షేమంగా ఉన్నారని కేవలం 7 మందికి మాత్రమే గాయాలైనట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. వారిని స్వస్థలానికి తీసుకొచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామస్తులు కానీ వారి బంధువులు కానీ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు..కాశీ ప్రయాణానికి వెళ్లిన వారంతా సురక్షితంగా ఉన్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు.

# గోరంట్లలో సిఐటియు రాష్ట్ర 17వ మహాసభల పోస్టర్ల విడుదల...



**గోరంట్ల ఏప్రిల్ 13 మనం న్యూస్ :** గోరంట్ల మండల కేంద్రంలో సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను సిఐటియు నాయకులు ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి పెడపల్లి బాబా ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెడపల్లి బాబా మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మరింత దూకుడుగా అమలు చేస్తోందని విమర్శించారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.రోజుకు 8 గంటల పని విధానాన్ని మార్చి 10 నుంచి 12 గంటల వరకు పెంచేలా మార్పులు చేయడం, మహిళలను రాత్రి షిఫ్ట్‌లలో పనిచేయించేందుకు అనుమతించే చట్టాలను అమలు చేయడం వంటి చర్యలు కార్మికులపై మరింత దోపిడీకి దారితీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని, కార్పొరేట్ సంస్థల సంపద వందల రెట్లు పెరుగుతుండగా పేద ప్రజల జీవన పరిస్థితులు దిగజారుతున్నాయని పేర్కొన్నారు. అలాగే నిరుద్యోగం ఎన్నడూ లేని విధంగా పెరిగిందని, నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, విద్యుత్ చార్జీలు, విద్య మరియు వైద్య ఖర్చులు భారీగా పెరగడంతో సాధారణ ప్రజలపై భారంగా మారాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం సిఐటియు నిరంతరం పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్ర 17వ మహాసభలను విజయవంతం చేయడం ద్వారా కార్మిక వర్గ ఐక్యతను చాటాలని, తమ హక్కుల సాధనకు మరింత బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కమల్ భాష, నాయకులు గంగాధర్, ఈశ్వర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్స్




**-ప్రతి అర్జీకి న్యాయబద్ధమైన పరిష్కారం**
**-భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత**
**-జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్**

**పుట్టపర్తి, ఏప్రిల్ 13 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతోందని... ఇందులో భాగంగా రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో సులభంగా వేగవంతంగా రెవిన్యూ సేవలు అందించడమే లక్ష్యంగా భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి వినూత్న రీతిలో "రెవిన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ ప్రారంభించారు. ఇందులో భాగంగా... రెవెన్యూ డివిజన్ వారీగా జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం చేయడం జరుగుతుంది. మిగతా వారాల్లో ఆయా డివిజన్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం నుంచి అందాయి. ప్రత్యేకంగా ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో తహశీల్దార్ లు, ఆర్డీవో ఒకే చోట ఉండి, రికార్డులన్నింటిని సిద్ధంగా ఉంచుకొని, ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు అర్జీదారున్ని కూర్చోబెట్టి సావధానంగా విని డిజైనర్ కార్డులు పరిశీలించాల్సి ఉంటే అక్కడే పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. సర్వే చేయాల్సి ఉంటే వాటిని కూడా చేయడం జరుగుతుంది. అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూముల సమస్యలు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుంచి అందిన భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ప్రతి కౌంటర్లో కూడా ఒక తహశీల్దార్, కలెక్టరేట్ నుంచి సూపరింటెండెంట్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన అర్జీదారుల సమస్యల కు సంబంధించి అర్జీలను కూడా కౌంటర్ లోనే రాస్తారు. మీసేవ ఏపీ సేవలో ఏదైనా డిజిటలైజ్ చేయాల్సి వస్తే ఎన్రోల్ చేయించి నిర్ణీత కాలపరిమితి లోగా పరిష్కరించేందుకు కృషి చేస్తారు. దీనిపై ఏదైనా ఫిర్యాదు అందిన తర్వాత దాని నమోదు నుంచి పరిష్కరించే వరకు తీసుకోవాల్సిన చర్యలపై తహశీల్దార్లకు, ఆర్డిఓలకు, ప్రతివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు జారీ చేస్తున్నట్లు చెప్పారు. సమస్యకు క్షేత్రస్థాయిలోకి వెళ్లారా లేదా, పరిశీలన చేశారా, ఫిర్యాదు పరిష్కరించిన తర్వాత అర్జీ ధారకు ఆ ప్రతిని అందజేశారు అని కూడా పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. అర్జీదారులకు ఏదైనా తెలియక కోర్టుకు వెళ్లాలన్నా కూడా జిల్లా లీగల్ సెల్ వాళ్ళని సంప్రదించి ఇద్దరు ప్యానెల్ సభ్యులను కూడా కేటాయించారు. వారి ద్వారా సివిల్ కోర్టు కేసులను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ఏదైనా అడంగల్ లో మార్పులు చేర్పులు చేయాలన్న తహశీల్దార్ స్థాయిలో ఎడిట్ చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అవి కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తాం. సచివాలయం స్థాయిలో డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా కూడా గ్రీవెన్స్ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. మండల స్థాయి సమస్యలపై ప్రజలు కలెక్టరేట్ కు వస్తే పరిష్కారం అవుతాయి అన్న అపోహను వదలి సమస్యలను స్థానికంగా ఉన్న ఆర్డిఓ, తాసిల్దారు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

**-రెవెన్యూ రికార్డుల్లో పేరు సవరణ, లబ్ధిదారురాలికి అడంగల్ అందజేత**

రోళ్ల మండలం, ఎం. రాయపురం గ్రామానికి చెందిన ముద్దమ్మ అనే మహిళ పేరు రెవెన్యూ రికార్డుల్లో (వన్ బి నంబర్ .1060) తప్పుగా నమోదైంది. ఆమె ఆధార్ కార్డు ప్రకారం సరైన పేరు "మద్దమ్మ"గా గుర్తించిన అధికారులు, వెంటనే రికార్డులను పరిశీలించి వన్ బి , అడంగల్లో పేరును సవరించారు.

## సిపిఎస్ రద్దు కోసం ఏపీ సిపిఎస్ ఈఏ సంఘం మహా సంకల్ప గర్జనకు శ్రీకారం



**గోరంట్ల ఏప్రిల్ 13 మనం న్యూస్:** కడప నగరంలో మే 1న జరగనున్న కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన "మహా సంకల్ప గర్జన" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కొత్తచెరువు బాయ్స్ హై స్కూల్లో ఘనంగా ఆవిష్కరించారు. పదవ తరగతి స్పాట్ వేల్యూషన్ కేంద్రంగా కొనసాగుతున్న ఈ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నీలం అశోక్( గోరంట్ల)ఆధ్వర్యం వహించగా, స్టేట్ కౌన్సిలర్లు రంగేష్ కుమార్, మల్లికార్జున, జిల్లా ఆర్థిక కార్యదర్శి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు కోసం జరుగుతున్న పోరాటం కీలక దశకు చేరుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్తును కాపాడే దిశగా ఈ ఉద్యమం సాగుతుందని, అందుకే అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న సిపిఎస్ ఉద్యోగులు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు మాత్రమే కాకుండా అన్ని సంఘాలు, నాయకులు ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. మే 1న కడపలో జరగనున్న మహా సంకల్ప గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి సిపిఎస్ ఉద్యోగి బాధ్యత అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటాలని, ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సిపిఎస్ రద్దు సాధనకు ఒక కొత్త దిశ లభిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోణంకి అశోక్, జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీను, ప్రధాన కార్యదర్శి చంద్ర, పిడి అసోసియేషన్ నాయకుడు మొరార్జీ యాదవ్, గోరంట్ల మండల సిపిఎస్ అధ్యక్షులు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ట్రెజరర్ సోమిరెడ్డి, పెనుగొండ గౌరవ అధ్యక్షులు రామాంజి పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు రాధా రమణ, రవీంద్ర, ఆంజనేయులు, రాజా, వేణుగోపాల్ రెడ్డి, హనుమంతు, మాధవి, రజిత, ప్రణీత్, మల్లికార్జున, మురళి తదితరులు హాజరయ్యారు.

## అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

కదిరి రూరల్ ఏప్రిల్ 13 మనం న్యూస్ :కదిరి రూరల్ మండలంలోని టిడిపి నాయకులు అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమీక్ష సమావేశం సోమవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటి సమస్య పై ఆర్ డబ్ల్యూ యస్ అధికారులతో వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తక్షణం చర్యలు చేపట్టాలి. తాగు నీటికి ఎటువంటి అంతరాయాలు రాకుండా చూడాలి. వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తక్షణం చర్యలు చేపట్టాలి, పంచాయతీ వారిగా అధికారులతో నాయకులతో సమన్వయం చేసి గ్రామాల వారిగా సమస్యల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప ఏవో శ్రీహరి నాయక్ మండల ఇంజనీర్ గుప్తా టిడిపి మండల కన్వీనర్ హరికృష్ణ టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## అమర వీరుడు వీర జవాన్ మురళీనాయక్ స్మరణలో భారీ రక్తదాన శిబిరం

**– భారతమాత ముద్దుబిడ్డకు నివాళిగా రక్తదానం చేయండి**
**–వీరుని రక్తం సింధూరమై... ప్రజల రక్తదానం జీవనదాయకం**




**గోరంట్ల ఏప్రిల్ 13 మనం న్యూస్:** భారత మాత ముద్దుబిడ్డ అగ్గి వీరుడు మురళీనాయక్ స్మరణలో భారీ రక్తదాన శిబిరం శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన అమర వీరుడు మురళీనాయక్ స్మారకార్థం భారీ రక్తదాన శిబిరాన్ని ఈ నెల 14 అనగా మంగళవారం నిర్వహించనున్నట్లు రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు జిఎం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిఎం సురేష్ మాట్లాడుతూ...భారత మాతకు తన ప్రాణాలను అర్పించిన అగ్గి వీరుడు మురళీనాయక్ మరణించలేదని, ఆయన రక్తం భారతమాత నుదుటిపై సింధూరంగా నిలిచిందని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు. గత ఏడాది ఏప్రిల్ 9న జరిగిన ఆపరేషన్లో వీరమరణం పొందిన మురళీనాయక్ జ్ఞాపకార్థం, వీర జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రులు జ్యోతి బాయ్, శ్రీరాములు నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోరంట్ల మండలంలోని కల్లి తండాలో ఈ రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని,దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహా వీరుని త్యాగాన్ని స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం పది మంది ప్రాణాలను కాపాడగలదని, ఇది మురళీనాయక్కు అర్పించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు.



ఏప్రిల్ 14, 2026 మంగళవారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ రక్తదాన శిబిరంలో మురళీనాయక్ అభిమానులు, భారత సైన్యాన్ని ప్రేమించే దేశభక్తులు, యువత, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మీరు చేసే ఈ చిన్న సహాయం అనేక కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని తెలిపారు. పూర్తి వివరాల కోసం 8106733307, 9441245857 నెంబర్లను సంప్రదించవచ్చని జిఎం సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గోరంట్లలో పోషణ పక్వాడ కార్యక్రమం

**- ఐదవ రోజు వెల్ బేబీ షో ఘనంగా నిర్వహణ**




**గోరంట్ల ఏప్రిల్ 13 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలో పోషణ పక్వాడ కార్యక్రమం ఐదవ రోజు సందర్భంగా రాజీవ్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో వెల్ బేబీ షోను ఘనంగా నిర్వహించారు. సోమందేపల్లి సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తల్లులకు ఆరు నెలల నుండి పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ..బిడ్డలకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లి పాలే ఇవ్వాలని, ఆ తర్వాత తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ప్రారంభించాల్సిన అవసరాన్ని సూపర్వైజర్ నాగరాణి వివరించారు. మొదట జావ రూపంలో ఆహారం ఇవ్వాలని, తరువాత గుజ్జు రూపంలో, ఆపై క్రమంగా ఘనాహారం అలవాటు చేయాలని సూచించారు. పిల్లల ఆరోగ్యవృద్ధి కోసం ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పాల పదార్థాలు, నూనె, నెయ్యి వంటి సమతుల ఆహారం ఎంతో ముఖ్యమని చెప్పారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలలో అందించే బాలామృతం, గుడ్లు, పాలు వంటి పోషకాహారాన్ని పిల్లలకు తప్పనిసరిగా అందించాలని తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్ బేబీ షో నిర్వహించి, ఆరోగ్యంగా ఉన్న పిల్లలను గుర్తించి వారి తల్లులను శాలువాలతో సత్కరించారు. వారు పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, తీసుకుంటున్న జాగ్రత్తలను ఇతర తల్లులకు వివరింపజేసి, మంచి పద్ధతులను ప్రోత్సహించారు. పిల్లలను ఆరోగ్యంగా పెంచుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. అదనంగా, పోషణపై అవగాహన కల్పించేందుకు తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా సమాజంలో పోషకాహార ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, లక్ష్మి, మనోహరమ్మ, సహాయకురాలు సునీత, అలాగే పలువురు తల్లులు పాల్గొన్నారు.



## కమ్మ గుట్టపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏపీ గురుకుల ఫలితాలలో స్టేట్ ర్యాంకు విజయం సాధించారు

**నంబుల పూలకుంట ఏప్రిల్ 13 మనం న్యూస్ :** మండల పరిధి కమ్మ గుట్టపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ లు జయ ప్రతాప్, మదన్ ప్రతాపరెడ్డి, విద్యార్థులకు ఈ దశలోనే కాంపిటీటివ్ విధానాన్ని పరిచయం చేస్తూ విద్య బోధన బోధించడం వలన బిఆర్ అంబేద్కర్ గురుకుల 2026 సంవత్సరం ఫలితాలలో స్టేట్ ర్యాంక్స్ కె జగదీష్ 7ర్యాంకు, దేవన్స్ నాయుడు 15 ర్యాంకు, ఎం సురేష్ ఆచారి 33వ ర్యాంకు, కె పార్ధు 28వ ర్యాంకు, ఎం మేఘన 58వ ర్యాంకు, విజయం సాధించారు .ఈ విషయం తెలుసుకున్న ఎంఈఓగోపాల్ నాయక్ ఎం ఈ ఓ సుబ్బిరెడ్డి ఆ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

# మనం వార్త కధనానికి స్పందన

**-కట్ట కాలువ ఆక్రమణలును, చెరువులోని కంపచెట్లు తొలగింపుకు చర్యలు.**

**-వాటర్ షెడ్ అసిస్టెంట్ ఇంజనీర్ పృథ్వీరాజ్**

**కుందుర్పి, ఏప్రెల్ 13 మనం న్యూస్ :** ఈనెల 13న మనం దినపత్రికలో కుందుర్పిలో కంపచెట్లతో పేరుకోపోయిన మండలి చెరువు అన్న వార్త కథనం ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. అయితే సోమవారం ఆ వార్త కథనానికి మండల వాటర్ షెడ్ ఎఇ, పృథ్వీరాజ్ స్పందించారు. ఈ నేపథ్యంలో వంద రోజులు జలధార, జలహారతి యాక్షన్ కార్యక్రమంలో భాగంగా. కుందుర్పి చిన్న కొండ సమిపంలో వెలసిన కట్టు కాలువను, చెరువులోను కంపచెట్లును నిశితంగా పరిశీలించారు. చిన్న కొండ ప్రక్కన వెలసిన కట్ట కాలువను ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా చెరువులో పేర్కొన్న కంపు చెట్లను తొలగించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉపాధి హామీ పథకం సిబ్బంది , ఏపీవో మురళి ,ఈసీ రమణ టి ఏ ఈశ్వరమ్మ, కుందుర్పి సాగునీటి సంఘం అధ్యక్షుడు,పి, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## జడ్ వీరారెడ్డి కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలి

**గుత్తి, ఏప్రిల్ 13 (మనం న్యూస్):** గుత్తి మున్సిపల్ పరిధిలోని జడ్ వీరారెడ్డి కాలనీకి మెయిన్ రోడ్డు, విద్యుత్, వీధి లైట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గుత్తి మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వి. నిర్మల మాట్లాడుతూ, కాలనీ సమస్యలపై గతంలో ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, కలెక్టర్, ఎమ్మెల్యేలకు అర్జీలు సమర్పించినప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం రోడ్డు నుండి జడ్ వీరారెడ్డి కాలనీ వరకు వెళ్లే మార్గం సరిగా లేకపోవడం, చెట్లు పెరిగి దారిలో చీకటి ఏర్పడడం వల్ల ముఖ్యంగా మహిళలు రాత్రి సమయంలో ఒంటరిగా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. దీంతో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. కాలనీవాసులతో కలిసి పలుమార్లు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించి అధికారులను కోరినా, ప్రభుత్వం గానీ, అధికారులు గానీ, స్థానిక ఎమ్మెల్యే గానీ సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పటికైనా అనంతపురం రోడ్డు నుండి జడ్ వీరారెడ్డి కాలనీ వరకు మెయిన్ రోడ్డు నిర్మాణం చేపట్టి, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాలు, పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చందు, వన్నూరమ్మ, ఊర్మిళ, పార్వతి, జయమ్మతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



## వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 13:** వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు స్థానిక పట్టణంలో రోటరీ క్లబ్ సభ్యుల సౌజన్యంతో మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున సూచనల మేరకు రోటరీ రోడ్డు నందు స్వచ్ఛమైన ఫిల్టర్ నీరుతో దాహార్తి తిరుస్తున్నారు.సుమారు పదిహేను వేల రూపాయలతో చలివెంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం మునిసిపల్ కమీషనర్ చే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, శ్రీ సత్యసాయి జోన్ సహాయ గవర్నర్ సుమంత్, రోటరీ మహిళా విభాగం ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి స్వాతి, ప్రభుత్వ విశ్రాంతి ప్రధాన ఉపాధ్యాయురాలు తులజా బాయి, ఇతర రోటరీ మరియు ఇన్నర్ వీల్ సభ్యులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సూర్య ఘర్ తో ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు సోలార్ విద్యుత్ ఉచితం

**-ప్రతి ఇంటిపై పీఎం సూర్య ఘర్ ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోండి**

**- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**పుట్టపర్తి ఏప్రిల్ 13 మనం న్యూస్ :** పీఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజిలి యోజన పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు సోలార్ విద్యుత్ ఉచితంగా పొందవచ్చునని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాల్టీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజిలి యోజన పథకాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకు ముందు బ్రాహ్మణపల్లి తండా లో కళ్యాణబాయి ,గోపాల్ నాయక్ ఇంటిపై సోలార్ సూర్య ఘర్ ప్యానల్ ను ప్రారంభించారు. బ్రాహ్మణపల్లి మారెమ్మ గుడి వద్ద విద్యుత్ అధికారులు ఈ ఈ శివ రాముడు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ వర్గాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఇంటిపై సౌర ప్యానెల్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్క ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు రెండు కిలో వాట్ల సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే సుమారు రూ.లక్షా 20వేలు ఆ కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. నియోజకవర్గంలో 1657 యూనిట్లు ఏర్పాటు లక్ష్యం కాగా వీటికి రూ.19.98 కోట్లు ప్రభుత్వ రాయితీ ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే 30000 ప్రభుత్వ రాయితీ 2 కిలో వాట్స్ కి 30,000 మూడు కిలో వాట్స్ కి 18000 మొత్తం 78,000 రాయితీ రూపకంగా లబ్ధి చేపడుతుందన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ సోలార్ రాష్ట్రంగా మారుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా సుపరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు నెరవేర్చిందని దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా ఆంధ్రప్రదేశ్లో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తు చేశారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గం లో కనీవిని ఎరగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు .భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తికి దేశ విదేశాల నుంచే కాకుండా మన దేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి , ప్రధాని గవర్నర్లు న్యాయమూర్తులు, ముఖ్యమంత్రులు, పలువురు వీఐపీలు ఒకే నెలలోనే ఇంతమంది పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టపర్తి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. బాబా వేడుకలు సందర్భంగా పుట్టపర్తిలో రహదారుల అభివృద్ధితోపాటు నియోజకవర్గంలో 26 కోట్లతో సీసీ రోడ్లు 34 కోట్లతో రహదారుల నిర్మాణం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ఇన్ని కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. అర్హులైన లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ రాయితీలను పొందాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అలాగే, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డివిజన్ ఈఈ శివరాముడు ,స్థానిక నాయకులు కూటమి పార్టీల నాయకులు టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు సాముకోటి ఆదినారాయణ, మాజీ చైర్మన్ బెస్త చలపతి ,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఓలిపి శ్రీనివాసులు, అంబులెన్స్ రమేష్, శ్రీరామ్ నాయక్ , కృష్ణ ప్రసాద్ ,సురేష్ చౌదరి అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నీటి ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన ఆరా ఇగ్నైట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**కళ్యాణదుర్గం టౌన్ ఏప్రిల్ 13 మనంన్యూస్:** కళ్యాణదుర్గం వేసవి సెలవుల్లో విద్యార్థులు నీటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. సోమవారం ఒకే రోజు మూడు ప్రాంతాల్లో నీటి ప్రమాదాల నివారణపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులకు సూచనలు అందించింది.కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో పిల్లలు చెరువులు, బావుల వద్దకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి లోతు తెలియకుండా దిగడం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రమాద సమయంలో సీపీఆర్ వంటి ప్రాథమిక చికిత్సపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని తెలిపారు.అలాగే కళ్యాణదుర్గం కేజీసీజీఎచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు త్రివిక్రమారావు, చిత్తయ్యల ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు జాగ్రత్తలు వివరించారు. కంబదూరు మండలం ములకలేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరప్ప, జనవిజ్ఞాన వేదిక బాధ్యులు చిత్తప్పల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జాగ్రత్తలుపిల్లలను తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా నీటి వనరుల వద్దకు పంపకూడదని, ప్రమాద హెచ్చరిక బోర్డులను గమనించాలని, ఈత రాని వారు లోతైన నీటిలోకి దిగరాదని, అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్పై అవగాహన పెంచుకోవాలని ట్రస్ట్ సూచించింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లోకేష్, డాక్టర్ రాజేష్, డాక్టర్ శరణ్, రమేష్, హర్ష, ఉమా రెడ్డి తదితరులు, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సమాజహిత కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి, చైర్మన్ లోకేష్, వైస్ చైర్మన్ డాక్టర్ రాజేష్, జనరల్ సెక్రటరీ శరణ్లను పలువురు అభినందించారు.



## తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో గోరంట్ల విద్యార్థికి అద్భుత విజయం

**-988 మార్కులతో ప్రతిభ చాటిన పాటూరి హంసిక రెడ్డి**

**గోరంట్ల ఏప్రిల్ 13 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణానికి చెందిన విద్యార్థి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేషంగా నిలిచారు. గోరంట్ల పట్టణానికి చెందిన నిరంజన డోర్స్ అండ్ హార్డ్ వెర్స్ ప్రొప్రైటర్ వైయస్సార్సీపి నాయకులు పాటూరి శంకర్ రెడ్డి కుమార్తె పాటూరి హంసిక రెడ్డి 2026 ఇంటర్ పరీక్షల్లో మొత్తం 988 మార్కులు సాధించి అద్భుత విజయాన్ని నమోదు చేశారు. హాల్ టికెట్ నంబర్ 2659217743తో పరీక్షలకు హాజరైన హంసిక రెడ్డి, పాస్/ఎ గ్రేడ్తో అగ్రస్థానంలో నిలిచి కుటుంబ సభ్యులు, గురువులు, స్నేహితులకు గర్వకారణంగా మారారు. ఈ విజయంతో గోరంట్ల పట్టణానికి మంచి పేరు తీసుకువచ్చారు. హంసిక రెడ్డి తల్లిదండ్రులు పాటూరి శోభా రాణి పాటూరి శంకర్ రెడ్డి తన కుమార్తె సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. ఆమె సాధనలో గురువుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ముఖ్య పాత్ర పోషించిందని తెలిపారు. హంసిక రెడ్డి తన విజయ రహస్యాన్ని వివరిస్తూ, నిరంతర కృషి, క్రమశిక్షణతో కూడిన చదువు, సమయపాలన వల్లే ఈ ఫలితం సాధ్యమైందని చెప్పారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి సేవ చేయాలని తన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయులు, స్నేహితులు హంసిక రెడ్డిని అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచగలరని మరోసారి రుజువైంది.